



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 306 | మంగళవారం 17 డిశంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 306 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 17 TUESDAY DECEMBER 2024 PAGES : 8 Rs :2-00



## దక్షిణ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం... ఏపీకి మూడ్రోజుల వర్ష సూచన

అమరావతి: ఉపరి తల ఆవర్తనం ప్రభావ ంతో నే డు దక్షిణ మధ్య బంగా ళాఖా తంలో అల్పపీడనం ఏర్పడి ందని భారత వాతా వరణ సంస్థ (ఐఎండీ) అమరావతి విభా గం వెల్లడించింది. ఇది రాగల 48 గంటల్లో మరింత బలపడి తీవ్ర అల్పపీడ నంగా మారుతుందని తెలిపి ంది. క్రమంగా పశ్చిమ ం వా యవ్య దిశగా పయ నిస్తూ తమిళనాడు తీరం వైపు వస్తుందని ఐఎండీ వివరించింది. దీని ప్రభా వంతో ఏపీలోనూ వర్షాలు కురుస్తాయని పేర్కొం ది. ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ వెల్లడించింది. కోస్తాంధ్ర, రాయలసీమలోని మిగిలిన ప్రాంతాల్లో 17 నుంచి 20వ తేదీ వరకు ఉరుములు, మెరుపులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది.

## శ్రీకాకుళం జిల్లాలో హత్యా రాజకీయాలకు స్థానం లేదు: అచ్చెన్నాయుడు



అమరావతి: శ్రీకాకుళం జిల్లా పలాసలో టీడీపీ నేత హత్యకు కుట్ర పన్నారని మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్ లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. వైసీపీ హయాంలో ఐదేళ్ల పాటు హత్యా రాజకీయాలను ప్రోత్సహించారని... అధికారాన్ని కోల్పోయినా అదే పద్ధతిని కొనసాగిస్తున్నారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. టీడీపీ నేత హత్య కుట్ర వెనుక ఎంతటివారు ఉన్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శ్రీకాకుళం జిల్లాలో హత్యా రాజకీయాలకు స్థానం లేదని చెప్పారు.

## అన్న కోసం పవన్ త్యాగం నాగబాబు శాఖలు ఖరారు..!



అమరావతి: మెగా బ్రదర్ నాగబాబు మంత్రిగా ప్రమాణ స్వీకారానికి సర్వం సిద్దం అవుతో ంది. రాజ్యసభ ఛాన్స్ దక్కకపోవటంతో నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. ఈ నిర్ణయం పైన కూటమిలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఇక.. నాగబాబు శాఖల ఖరారు పై న చంద్రబాబు - పవన్ చర్చించారు. శాఖలను ఫిక్స్ చేసినట్లు సమాచారం. అదే విధంగా కూటమి పార్టీల నేతల నామినేటెడ్ పదవుల జాబితాను ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది.

**చంద్రబాబు - పవన్ భేటీలో** : ముఖ్యమంత్రి చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ ప్రత్యేక భేటీ కీలకంగా మారుతోంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలపనున్నారు. ఇప్పటికే ఏపీ నుంచి ముగ్గురు రాజ్యసభ సభ్యు లన ఎంపిక చేసిన సమయంలో చివరి నిమిషం వరకు రేసులో ఉన్న నాగబాబుకు సీటు దక్కక పోవటంతో మంత్రివర్గం లోకి తీసుకుం టున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. ఇప్పుడు భేటీలో మెగా బ్రదర్ మంత్రివ ర్గంలోకి ఎంట్రీ ముహూర్తం.. ప్రమాణ స్వీకారం పైన నిర్ణయం తీసుకోనున్నారు. అదే సమ యంలో నాగబాబుకు ఆరు నెలల్లోగా ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది.

**నాగబాబుకు దక్కే శాఖలు:** ప్రస్తుతం శాసన మండలిలో వైసీపీ సభ్యులు పలువురు రాజీనామా చేసారు. కానీ, ఛైర్మన్ వాటిని ఇంకా ఆమోదించ లేదు. నాగబాబుకు మంత్రి పదవి ఖరారు వేళ కూటమిలో వచ్చిన స్పందన తో ఇప్పుడు చంద్రబాబు - పవన్ నామినేటెడ్ పదవులను ఖరారు చేయాలని నిర్ణయి ంచారు. అందు లో భాగంగా పిఠాపురం వర్మకు సైతం ఎమ్మెల్సీ ప్రకటన చేసే అవకాశం కనిపిస్తోంది. ఇక.. మంత్రి గా నాగబాబుకు ఇచ్చే శాఖల పైన తుది నిర్ణయం తీసుకోనున్నారు. ప్రస్తుతం మంత్రి కందుల దుర్గేశ్ నిర్వహిస్తున్న టూరిజం, సినిమాటోగ్రఫీ శాఖలు నాగబాబుకు కేటాయించే అవకాశాలు ఉన్నట్లు పార్టీ ముఖ్యుల సమాచారం.

**పవన్ శాఖల కుదిస్తారా** : తన అన్నకు దుర్గేశ్ కు శాఖలు బదలాయిస్తుండటంతో... తన వద్ద ఉన్న గ్రామీణాభివృద్ధి శాఖ లేదా అటవీ పర్యావరణ శాఖల్లో ఒకటి వదులుకోవటానికి పవన్ సిద్దమైనట్లు సమాచారం. పవన్ నుంచి ఆ శాఖను దుర్గేష్ కు కేటాయించనున్నారు. తొలుత నాగబాబుకు ఎక్సైజ్ లేదా గనుల శాఖ ఇవ్వాలనే ప్రతిపాదన వచ్చింది. కానీ, ఆ రెండు శాఖలు బీసీ వర్గానికి చెందిన కొల్లు రవీంద్ర వద్ద ఉండటంతో..ఆయన వద్ద నుంచి నాగబాబుకు కేటాయిస్తే విమర్శలు వచ్చే అవకాశం ఉందనే అభిప్రా యంతో ఈ ప్రతిపాదన విరమించుకున్నట్లు తెలు స్తోంది. ఇప్పుడు చంద్రబాబు - పవన్ చర్చల్లో నాగ బాబు ప్రమాణ స్వీకారం .. మెగా బ్రదర్ కు శాఖలు .. నామినేటెడ్ పోస్టుల భర్తీ లిస్టు పైన తుది నిర్ణయం తీసుకోనున్నారు.

## రాజధాని రైతుల సమస్యలు పరిష్కరిస్తాం: మంత్రి నారాయణ



అమరావతి,: నీరుకొండలో ఎంజీఆర్ ట్రస్ట్ ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు.రాజధాని రైతుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం అన్నారు ఆయన. గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేయాలని చూసిందన్నారు. అందుకే ఆర్- 5 జోన్ తీసుకొచ్చిందన్నారు.ఆర్ - 5 జోన్ లో పట్టాలు ఇచ్చిన పేదలకు గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో స్థలాలు కేటాయిస్తాం అన్నారు.సుప్రీం కోర్టు లో రాజధానిపై ఉన్న కేసులు పరిష్కరించేలా ముందుకెళ్తున్నామన్నారు.గత ప్రభుత్వం పాత కాంట్రాక్ట్ లు రద్దు చేయకపోవడంతో ఆరు నెలలు సమయం వృధా అయిందన్నారు. లేదంటే, అమరావతి పనులు ఎప్పుడో ప్రారంభం అయ్యేవన్నారు.మరో 9 నెలల్లో అధికారులకు అమరావతిలో నివాసాలు అందుబాటులోకి తెస్తాం అంటూ పేర్కొన్నారు.గతంలో చెప్పిన విధంగానే రాజధానిని తూ.చ.తప్పకుండా పూర్తి చేస్తాం అన్నారు మంత్రి నారాయణ. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తాం అంటూ స్పష్టం చేశారు.నీరు కొండలో భారీ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తాం అన్నారు. ఇప్పటికే రూ. 20 వేల కోట్ల పనులకు టెండర్లకు అథారిటీ ఆమోదం తెలిపిందన్నారు. నాలుగైదు రోజుల్లో టెండర్ల ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు మున్సిపల్ మంత్రి నారాయణ.

## రాజ్యసభలో ముగ్గురు ఏపీ సభ్యుల ప్రమాణం... విజయసాయి కీలక వ్యాఖ్యలు



అమరావతి: ఇటీవల ఏపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురు సభ్యులు ప్రమాణస్వీకారం చేశా రు. టీడీ పీ నుంచి బీద మస్తాన్ రావు, సానా సతీశ్, బీజేపీ నుంచి ఆర్.కృష్ణయ్యలు రాజ్యసభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. వీరిచేత రాజ్యసభ ఛైర్మన్ జగ్దీప్ ధన్కర్ ప్రమాణం చేయించారు. ఈ నేపథ్యంలో వైసీపీ రాజ్య సభ సభ్యుడు విజయసా యిరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ నేతల ను కుట్రపూరి తంగా ప్రలోభాలకు గురి చేసి లాక్కున్నారని టీడీపీపై విమ ర్శలు గుప్పించారు. టీడీపీ బెది రింపు రాజకీయాలకు పాల్పడు తోందని ఆరోపి ంచారు. ఈ క్రమంలో కల్పించుకున్న రాజ్యసభ ఛైర్మన్... విజయసాయి వ్యాఖ్య లు రికార్డుల్లోకి వెళ్లవని స్పష్టం చేశారు

## పోక్సో కేసులో వైసీపీ నేత చెవిరెడ్డికి హైకోర్టులో చుక్కెదురు



అమరావతి: చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు అయింది. తిరుపతి జిల్లా యర్రావారి పాలెం మండలానికి చెందిన 14 ఏళ్ల బాలికపై అత్యాచారం వార్తలను సోషల్ మీడియాలో ప్రసారం చేశారన్న ఆరోపణలతో ఆయనపై పోక్సో చట్టం కింద కేసు నమోదైంది.ఈ కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై నేడు విచారణ జరిగింది. చెవిరెడ్డి పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించిన కోర్టు తదుపరి విచాణను ఈ నెల 24కు వాయిదా వేసింది. మరోవైపు, అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తూ ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది.

## అత్యంత ప్రాధాన్యతతో ఫిర్యాదులను పరిష్కరిస్తాం: జిల్లా ఎస్పీ తుషార్ డూడి



రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 16 : "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరిస్తున్నా మని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. ఆంద్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంను సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లా నలుమూలల నుండి పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదిదారులు, తమ సమస్యలను స్వయంగా ఎస్పీకి విన్నవించుకున్నారు. వారి సమస్యలు క్షుణంగా విని, అర్జీలను పరిశీలించి సంబందిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడి ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి, త్వరితగతిన పరిష్కరించి భాదితులకు న్యాయం చేయాలని ఎస్పీ ఆదేశించారు.

## ప్రజా సమస్యలపై వస్తున్న అర్జీలను అధికారులు తక్షణమే పరిష్కరించాలి: జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్




రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 16 : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను జిల్లా సంయుక్త కలెక్టర్ స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సంబంధించి 98 దరఖాస్తులు నమోదయ్యాయి. వీక్షణ సమావేశం ద్వారా తహసిల్దార్ లతోనూ పెండింగ్ లో ఉన్న పి జి ఆర్ ఎస్, రెవెన్యూ మరియు రీ సర్వే దరఖాస్తుల గురించి అయన ఆరా తీశారు. పి జి ఆర్ ఎస్ పై వచ్చిన ఫిర్యాదులకు సరైన కారణాలు చూపకుండా అసంపూర్తిగా తిరస్కరించడం సరికాదన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించాలని, పెండింగ్ ఉన్న అర్జీలను కేటగిరీల వారీగా విభజించి నివేదించాలని ఆదేశించారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, పరిష్కరించిన తీరుపై అయన ఆరా తీశారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని పలు సూచనలు చేశారు. గడువు దాటే వరకు అర్జీలు పెండింగ్ లో ఉండరాదన్నారు. ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించడానికి సంబంధిత జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, అన్నిశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



రాయల్ జర్నలిజం దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## శభాష్ గుకేశ్ !

చదరంగంలో భారత కీర్తి పతాకను సమున్నతంగా ఎగరేసిన గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేశ్‌కు అభినందనలు. సింగపూర్‌లో జరిగిన ఫిడే 18వ ప్రపంచ చాంపియన్‌షిప్ ఫైనల్‌లో ప్రస్తుత వరల్డ్ చాంపియన్, చైనాకు చెందిన 32 ఏళ్ల ఆటగాడు డింగ్ లిరెన్‌ను ఓడించి గుకేశ్ చరిత్ర సృష్టించాడు. అతి పిన్న వయసులో ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ గెలుచుకున్న ఆటగాడిగా గ్యారీ కాస్పరోవ్ నాలుగు దశాబ్దాల రికార్డును గుకేశ్ బద్దలుకొట్టాడు. అంతేకాదు ఈ ప్రతిష్టాత్మక టైటిల్‌ను సాధించిన భారతీయులలో రెండవ ఆటగాడిగా రికార్డుకెక్కాడు. అయిదు సార్లు (2000, 2007, 2008, 2010, 2013) ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన జీనియస్ విశ్వనాథన్ ఆనంద్ తరువాత ఈ టైటిల్ సాధించిన రెండవ భారతీయ ఆటగాడిగా, మూడవ ఆసియా వాసిగా రికార్డుకెక్కాడు. ఆసియాలో ఇప్పటివరకు ముగ్గురే ముగ్గురు ప్రపంచ చెస్ చాంపియన్లు. వీరే విశ్వనాథన్ ఆనంద్, డింగ్ లిరెన్ (చైనా), గుకేశ్. చెన్నైలో విశ్వనాథన్ ఆనంద్ చెస్ అకాడెమీ 'వెస్ట్ బ్రిడ్జ్'లో రెండేళ్ల కఠోర శిక్షణ, అద్భుతమైన ప్రతిభ, అంకితభావం, చివరి క్షణం వరకు పోరాడాలనే కసే అతడ్ని చదరంగంలో ఉన్నత శిఖరాలకు చేర్చాయనడంలో ఏమాత్రం అతిశయం లేదు. ఈ పద్దెనిమిదేళ్ల గ్రాండ్ మాస్టర్ ఇప్పుడు కోట్లాది మంది యువ చెస్ ఆటగాళ్లకు ప్రేరణగా నిలిచాడు. 14 రౌండ్ల ప్రపంచ చెస్ టైటిల్ కోసం ప్రస్తుత చాంపియన్ డింగ్ లిరెన్‌ను సవాల్ చేసిన గుకేశ్ మొదటి రౌండ్‌లో ఓటమి చవిచూసినప్పటికీ చెక్కు చెదరని మనో నిబ్బరంతో ఆట కొనసాగించాడు. తరువాతి రెండు రౌండ్లు డ్రా చేసుకుని నాలుగో రౌండ్‌లో విజయం సాధించడం ద్వారా స్కోరును సమం చేశాడు. మ్యాచ్‌పై పట్టు కోసం ఇరువురూ తీవ్రంగా పోరాడారు. పోటాపోటీ వ్యూహాలతో 13వ రౌండ్ ముగిసే సరికి చెరో ఆరున్నర పాయింట్లతో సమ ఉజ్జీలుగా నిలిచారు. దీంతో చివరి 14వ రౌండ్ నిర్ణయాత్మకంగా మారింది. కీలకమైన ఫైనల్ రౌండ్‌లో నల్ల పావులతో ఆడిన గుకేశ్ 58 ఎత్తుల్లో తన ప్రత్యర్థిని చిత్తు చేసి టైటిల్ చేజిక్కించుకున్నాడు. గేమ్ డ్రా దిశగా మరలుతున్న సమయంలో 55వ ఎత్తులో డింగ్ బిషప్‌ను తప్పుడు స్థానంలో ఉంచి పొరపాటు చేశాడు. దానిని అడ్వాంటేజ్‌గా తీసుకున్న గుకేశ్ ఇక వెనుదిరిగి చూడలేదు. ఆ తరువాత మూడు ఎత్తుల్లోనే ప్రత్యర్థికి చెక్ పెట్టాడు. డింగ్‌కు ఓటమిని అంగీకరించడం మినహా మరో గత్యంతరం లేని స్థితి కల్పించాడు. ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ టైటిల్ పోరు ఇద్దరు ఆసియన్ల మధ్యే జరగడం ఇదే మొదటిసారి. చెన్నైలో పుట్టిన గుకేశ్ మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లాలో ఉన్నాయి. ఆయన తండ్రి డాక్టర్ రజనీకాంత్ ఇఎన్‌టి నిపుణులు, తల్లి పద్మజ మైక్రోబయాలజిస్టు. గుకేశ్‌కు చిన్నప్పటి నుంచే చదరంగం పట్ల మక్కువ ఎక్కువ. తొమ్మిదేళ్ల ప్రాయంలోనే ఆసియా స్కూల్ ఆఫ్ చెస్ చాంపియన్‌షిప్ అండర్ 9 విభాగంలో విజేతగా నిలిచాడు. 2018లో ప్రపంచ యూత్ చెస్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను, ఆ తరువాత ఆసియా యూత్ చెస్ చాంపియన్‌షిప్‌ను సాధించాడు. 2017లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగి అతి పిన్న వయస్కుడైన మూడవ గ్రాండ్ మాస్టర్ హోదా సాధించాడు. అంచెలంచెలుగా ఎదుగుతూ 18 ఏళ్ల వయసులో ఫిడే ప్రపంచ చెస్ చాంపియన్ టైటిల్ సాధించడం అనితర సాధ్యం. ప్రపంచ చదరంగ చరిత్రలో విశ్వనాథన్ ఆనంద్, గుకేశ్ పేర్లు సువర్ణాక్షరాలతో లిఖించబడతాయి. ఇటీవల కాలంలో మరికొందరు చిచ్చర పిడుగులు కూడా ముందుకు రావడం చదరంగంలో భారత్ రారాజుగా వెలుగొందుతుందన్న ఆశావహ పరిస్థితి కనిపిస్తోంది. గుకేశ్‌తో బాటు టాప్ 15 ర్యాంకుల్లో ఉన్న గ్రాండ్ మాస్టర్స్ అర్జున్ ఎరిగైసి, ఆర్. ప్రజ్ఞానంద వంటి యువ ఆటగాళ్లలో ప్రపంచ చాంపియన్లుగా ఎదిగేందుకు అవసరమైన ప్రతిభాపాటవాలు పుష్కలంగా ఉన్నాయి. చెస్‌లో ఇటువంటి యంగ్ జీనియస్‌లకు గుకేశ్ విజయం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది.

# చలికి గజ గజని వణుకుతున్న ప్రజలు

రామసముద్రం. డిసెంబర్ 16 రాయల్ జర్నలిజం.మండలంలో చలికి గజగజ అని వణుకుతున్న ప్రజలు రానన్న మూడు రోజుల్లో మరింత చలి తీవ్రత పెరిగే అవకాశం ఉంటుంది.ఉష్ణ వాతావరణాలలోని అన్ని కాలాలలోకి చలిగా ఉండే కాలం, ఇది వానాకాలానికి, ఎండాకాలానికి మధ్య వస్తుంది. సూర్యుడు భూమి అక్షానికి దూరంగా అర్ధ గోళంలో ఉండటం వలన ఈ విధంగా సంభవిస్తుంది.శీతాకాలం ప్రారంభం వలె వివిధ సంస్కృతులు వివిధ తేదీలను నిర్వచిస్తాయి,కొన్ని వాతావరణ ఆధారిత నిర్వచనాలను ఉపయోగిస్తాయి, కాని ఉత్తర అర్ధగోళంలో శీతాకాలం ఉన్నప్పుడు దక్షిణార్ధగోళంలో వేసవి ఉంటుంది.ఇదే విధంగా విరుద్ధంగా. అనేక ప్రాంతాల్లో శీతాకాలం మంచు, ఘనీభవన



ఉష్ణోగ్రతతో సంబంధం కలిగి ఉంటుంది. అత్యంత చల్లదనం ఉండే సమయం. ఇది నాలుగు సీజన్లలో ఒకటి. వింటర్ శరదృతువు తర్వాత, వసంతరుతువుకు ముందు వస్తుంది. ఉత్తర అర్ధగోళంలో శీతాకాలపు కాలం సాధారణంగా డిసెంబర్ 21 లేదా డిసెంబర్ 22. దక్షిణ అర్ధగోళంలో శీతాకాలపు కాలం సాధారణంగా జూన్ 21 లేదా జూన్ 22. ఈ రోజులలో పగటి సమయం తక్కువగాను, రాత్రి సమయం ఎక్కువగాను ఉంటుంది. కొన్ని జంతువులు ఈ సీజన్లో క్రియాశూన్యంగా ఉంటాయి. శీతాకాలపు సెలవుదినాలలో ఒకటి క్రిస్మస్.శీతాకాలపు రోజులలో పగటి సమయం తక్కువగాను, రాత్రి సమయం ఎక్కువగాను ఉంటుంది.అయనాంతం తరువాత సీజన్ ముందుకు వెళుతున్న కొద్దీ పగటి సమయం పెరుగుతూ, చలి తగ్గుతూ ఉంటుంది.వింటర్ అత్యంత చల్లదనం ఉండే సమయం. ఇది నాలుగు సీజన్లలో ఒకటి. అంటారు.

# జర్నలిస్టులు సైనికులంత గొప్పవారు

ఏలూరు, డిసెంబర్ 16 : దేశానికి రక్షణ నిస్తున్న సైనికులు మాదిరిగా సమాజంలో సేవలందిస్తున్న జర్నలిస్టులు గొప్ప వారిని ఆర్సియం ఏలూరు కదీ డ్ర ల్ చర్చ్ ఫాదర్ ఐ మైకేల్ అన్నారు. ఏలూరు ఇండోర్ స్టేడియం ఎదుటవున్న విమెన్స్ క్లబ్ హాల్లో జర్నలిస్టుల సెమీ క్రిస్మస్ వేడుకలకు ఫాదర్ మైకేల్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయనకు జర్నలిస్ట్ నాయకులు జి.ఎస్ వీఎన్ రాజు కిషోర్ రియాజ్ మత్తేబాబి విక్టర్ విజయ్ కుమార్ సంజయ్ దాసు మిల్టన్ నరేంద్ర దారం నాని సున్నా సుధీర్ రత్నస్వాగతం పలికారు. ఫాదర్ మైకేల్ మాట్లాడుతూ సమాజంలో సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల సేవలు అభినందనీయమన్నారు విధి నిర్వహణలో జర్నలిజం కత్తి మీద సాము అయినప్పటికీ సమాజ అభివృద్ధి భద్రత భవిష్యత్తు లక్ష్యంగా సేవలందిస్తున్న జర్నలిస్టులను అభినందించారు అనంతరం జర్నలిస్ట్ నాయకులతో కలిసి క్రిస్మస్ కేకును కట్ చేసి జర్నలిస్టు సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఏసుక్రీస్తు దీవెనలతో జర్నలిస్ట్ కుటుంబ సభ్యులు అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయనను జర్నలిస్ట్ నాయకులు ఘనంగా సత్కరించారు.

# మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఓ పండగల జరగాలి : నిసార్ అహ్మద్



మదనపల్లి.డిసెంబర్ 16 రాయల్ జర్నలిజం. రామసముద్రం నిమ్మనపల్లి,మదనపల్లి వైసిపి నాయకులకు కార్యకర్తలకు వైసీపీ కుటుంబ సభ్యులకు సోమవారం మదనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి నిషార్ అహ్మద్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ (శనివారం) పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థాయిలలో సేవా కార్యక్రమాలు, కేక్ కటింగ్ , అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని పార్టీ పిలుపునిచ్చింది. ఆ మేరకు మన నియోజకవర్గంలో మూడు మండలాల్లో మరియు మదనపల్లి మున్సిపాలిటీలో వైయస్ జగన్ గారి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

# గ్రామ పంచాయతీ స్థాయి అధికారులకు శిక్షణ

రాయల్ జర్నలిజం (కాకుమాను) రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి అభివృద్ధిపై ప్రభుత్వం కల్పించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శిక్షణ తరగతులు జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల అంశాలపై శిక్షణ అధికారులు సిహెచ్ రవిబాబు, విస్తరణ అధికారి, వెలుగు కార్యాలయ ఏపీఎం మరియు సీనియర్ పంచాయతీ కార్యదర్శులు శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ ఆవశ్యకత, పేదరికం లేని మెరుగైన జీవనోపాదులు కలిగిన గ్రామం, ఆరోగ్యవంతమైన గ్రామం, బాలహిత గ్రామం, సమృద్ధిగా నీరు కలిగి



ఉన్న గ్రామం, పచ్చదనం పరిశుభ్రత, మౌలిక సదుపాయాలు కలిగిన గ్రామం, సామాజిక న్యాయం మరియు భద్రత కలిగిన గ్రామం, సుపరిపాలన కలిగిన గ్రామం, మహిళ స్నేహపూర్వక గ్రామం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధిపై అధికారులు పనిచేస్తామని ప్రమాణం చేశారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి:జిల్లా ఎస్పీ తుషార్ డూడి



రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 16 : మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో తోడ్పడతాయని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రీడల్లో పతకాలు సాధించిన బాపట్ల పట్టణంలోని లిటిల్ ఏంజెల్ హై స్కూల్ విద్యార్థులను సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అభినందించినారు. 2024 నవంబర్ నెలలో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రీడా పోటీలలో బాపట్ల లిటిల్ ఏంజెల్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. అథ్లెటిక్స్ విభాగానికి చెందిన క్రీడాపోటీలు శ్రీకాకుళంలో, ఫెన్సింగ్ విభాగానికి చెందిన క్రీడాపోటీలు నంద్యాలలో నిర్వహించడం జరిగింది. శ్రీకాకుళంలో జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో 10వ తరగతి విద్యార్థి వై.సతీష్ 3000 మీటర్ల విభాగంలో, 800 మీటర్ల విభాగంలో పోటీపడి పసిడి, రజత పతకాలు సాధించి జాతీయ స్థాయి క్రీడలకు అర్హత సాధించాడు. నంద్యాలలో జరిగిన ఫెన్సింగ్ పోటీలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు బి.ఆదిత్య సాయి, ఎస్.కిరణేశ్వర రెడ్డి లు రజత, కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రీడా పోటీలలో బాపట్ల పట్టణానికి చెందిన లిటిల్ ఏంజెల్ హై స్కూల్ విద్యార్థులు వివిధ విభాగాలలో పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడలలో కూడా పోటీ పడాలన్నారు. క్రీడలలో పాల్గొనడం వల్ల విద్యార్థులకు మానసిక వికాసం పెంపొందుతుందని, సృజనాత్మకతతోపాటు ఐకమత్య భావన అలవారుతుందన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని అనేకమంది విద్యార్థులు క్రీడాపోటీలలో పాల్గొనాలని ఎస్పీ సూచించారు. రాబోయే రోజులలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక పతకాల సాధించి తల్లిదండ్రులు, విద్య బుద్ధులు బోధించిన గురువులు గర్వపడే విధంగా సత్తాచాటాలని సూచించారు. ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్ధారించుకొని నిర్దిష్ట ప్రణాళికతో సాధన చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్పీ ఆకాంక్షించారు.

# అత్యంత ప్రాధాన్యతతో ఫిర్యాదులను పరిష్కరిస్తాం: జిల్లా ఎస్పీ తుషార్ డూడి



(మొదటి పేజీ తరువాయి)

వివిద సమస్యల పరిష్కరం కొరకు పోలీస్ స్టేషన్/కార్యాలయాలకు వచ్చు పిర్యాదుదారులతో పోలీసు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించి చట్ట పరిధిలో వారి సమస్యల పరిష్కరానికి కృషి చేయాలని ఎస్పీ ఆదేశించారు. "పి.జీ.ఆర్.ఎస్" కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులను చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణిత గడువులోపు పరిష్కరిస్తామని ఎస్పీ ఫిర్యాదీదారులకు భరోసా కల్పించారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు, ఇతర సమస్యలతో 37 మంది ఫిర్యాదుదారులు వారి సమస్యలు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పి.జి.ఆర్.ఎస్ ఇంచార్జ్ సీఐ శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హైందవ శంఖారావం జయప్రదం చేయండి



రాయల్ జర్నలిజం రాజంపేట డిసెంబర్ 15:రాజంపేటలోని తన స్వగృహంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ జనవరి 5న 5వ శంఖారావం భారీ బహిరంగ సభ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించుతున్నారు దానికి లక్షలాదిగా చలో విజయవాడ వెళ్లి సభను జయప్రదం చేయాలని వారు కోరారు వారు మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా నిర్వహించబడుతున్న ఆలయాల్లో హిందువులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన ముడుపులు కానుకలు దేవాలయ అధికారులు పాలక మండల ద్వారా దుర్వినియోగం అవుతున్నాయని హిందూ సమాజం స్వతంత్రంగా దేవాలయాలు నిర్వహించుకున్న నాడు హిందువుల ఆలయాలు ధార్మిక విశ్వాసాలు పవిత్రత కాపాడబడతాయని వారన్నారు. దేవాలయాల నిర్వహణలో చేయాల్సిన కొన్ని సంస్కరణలు లి. దేవాలయాల్లో దేవాదాయ ధర్మాదాయ శాఖలో పనిచేస్తున్న అన్ని మత ఉద్యోగులను తొలగించాలి దేవాలయాల నిర్వహణపై ధర్మాచార్యులు తయారుచేసిన నమూనా విధివిధానాలు అమలు చేయాలిలిదేవాలయాలన్నిట పూజ ప్రసాద కైకరే సేవలన్నీ అత్యంత భక్తిశ్రద్ధలతో నాణ్యతతో నిర్వహించేలా చూడాలి దీని ఉల్లంఘనకు పాల్పడితే దోషులను కఠినంగా శిక్షించాలి. లిదేవాలయాల ఆస్తుల అన్యక్రాంతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి ఇప్పటికే అన్యక్రాంతమైన ఆస్తులను వెంటనే స్వాధీనం చేసుకోవాలి. ఇలాంటి 10 డిమాండ్లతో ప్రభుత్వం ముందు ఉంచడానికి చలో విజయవాడ జనవరి 5 శంఖారావం సభను లక్షలాదిగా వచ్చి జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జిల్లా స్థాయిలోని దివ్యాంగులకు ఉపకరణాలు అందించండి...



రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 16 : జాయింట్ కలెక్టర్ దివ్యాంగులకు బాపట్ల జిల్లా స్థాయిలో క్యాంపులు ఏర్పాటుచేసి మూడు చక్రాల ట్రై సైకిళ్లను పంపిణీ చేయించాలని బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి దివ్యాంగులు విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య కోరారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చల్లా రామయ్య మాట్లాడుతూ జిల్లా స్థాయిలోని దివ్యాంగులు మూడు చక్రాల ట్రై సైకిళ్లు సంక కర్రలు, చెవిటి మిషిన్లు , బ్లైండ్ స్టిక్ లు వీల్ ఛైర్లు లేక ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారని, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ కు కేంద్ర ప్రభుత్వం దివ్యాంగులకు కేటాయించే ఎంపీ నిధుల ద్వారా ఉపకరణాలను పంపిణీ చేయాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలియజేశారు. మరియు అర్హులైన ఈ దివ్యాంగులకు ఈపూరి బోడిమ్మ, ఆరాధ్యుల వెంకటేశ్వరమ్మ, డి కృష్ణారెడ్డి కు వెంటనే మూడు చక్రాల



ట్రై సైకిళ్లను అందజేయాలని దివ్యాంగుల శాఖ అధికారులకు జాయింట్ కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారని ఆయన తెలియజేశారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# పోలవరం ప్రాంతంలోని సమస్యలు పరిష్కరించండి

## సీఎం నారా చంద్రబాబుకి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి



**ఏలూరు,(రాయల్ జర్నలిజం):** పోలవరం నియోజకవర్గంలో నెలకున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. సోమవారం పోలవరం సందర్శనకు విచ్చేసిన సీఎం చంద్రబాబుకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేశారు.

**వేలేరుపాడులో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు ఎంపీ వినతి:** పోలవరం ఏజెన్సీ ప్రాంతంలోని వేలేరుపాడులో మరో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. బుట్టాయగూడెంలో ఉన్న ఎమ్మార్ఎస్ లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇప్పటికే 100 శాతం సీట్లు భర్తీ అయినట్లు ఐటీడీఏ పిఓ ప్రభుత్వానికి నివేదిక సమర్పించారని, ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న విపరీతమైన డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని పోలవరం ఏజెన్సీ ప్రాంతంలో గల వేలేరుపాడులో మరో %జువీ=జూ% ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి ప్రతిపాదనలు పంపించాలని ఎంపీ విన్నవించారు.

**ప్రత్యామ్నాయ కాలనీ ఏర్పాటు చేయండి:** తరచూ వరద ముంపునకు గురై ఇబ్బందులు పడుతున్న వేలేరుపాడు మండలం కమ్మరిగూడెం లోని 220 కుటుంబాలను ఆదుకోవాలని సీఎం చంద్రబాబుకు ఎంపీ విజ్ఞప్తి చేశారు. 2024 జులైలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు, 2018 నాటి వర్షాల సందర్భంగా పోటెత్తిన వరదలతో కమ్మవారిగూడెం ముంపునకు గురైందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. తరచూ వరదలు వల్ల ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ గ్రామానికి సమీపంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎత్తైన స్థలంలో పట్టాలు ఇచ్చి ప్రత్యామ్నాయ కాలనీని నిర్మించి ఇవ్వాలని ఎంపీ విన్నవించారు.

**పెద్దవాగు సమస్య పరిష్కరించండి:** 2024లో పరీవాహక ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పోటెత్తిన వరదలతో అశ్వారావుపేట మండలం కుందవల్లి గ్రామం వద్ద పెదవాగు పై నిర్మించిన మధ్యతరగతి ఇరిగేషన్ ప్రాజెక్ట్ డ్యామ్ యొక్క ఎర్త్ బండ్ కోతకు గురికావడంతో డ్యాంలోని ఎర్త్ బండ్, పార్పెట్ వాల్, చూట్ డ్రెయిన్లు దెబ్బతిన్నాయని, భవిష్యత్తులో ఆకస్మిక వరదల్లో డ్యామ్ కు ఎలాంటి నష్టం జరగకుండా ఉండేందుకు రూ.175 కోట్ల అంచనా వ్యయంతో తెలంగాణ ప్రభుత్వం స్పిల్‌వే సామర్థ్యాన్ని 40 వేల క్యూసెక్కుల నుంచి 1.08 లక్షల క్యూసెక్కులకు పెంచడం ద్వారా అక్కడ అదనంగా 5 వెంట్లు ఏర్పాటు చేయాలని, పెదవాగు ప్రాజెక్టును తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టుగా ప్రకటించాలని ప్రతిపాదించారని, రాష్ట్రాలలోని ఆయకట్టు ప్రాంతాల ఆధారంగా ఖర్చులు భరించాలని తెలంగాణ అధికారుల సూచనల నేపథ్యంలో పెదవాగు ప్రాజెక్టును రెండు రాష్ట్రాల సమ్మిళిత ప్రాజెక్టుగా చేపట్టేందుకు తెలంగాణ రాష్ట్ర అధికారులతో చర్చించడానికి వీలుగా నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఎంపీ కోరారు.

**పోలవరం బాధితులను ఆదుకోండి:** పోలవరం మండలం టేకూరు ఆర్ అండ్ ఆర్ సమస్యలు, గృహాల నిర్మాణం, పునరావాస గ్రామాలకు బస్సులు, ఆసుపత్రి సౌకర్యాలు, దేవరగొందిలో (ప్రగడపల్లి) రెండో ప్యాకేజీలో విడుదల చేయాల్సిన మిగిలిన సొమ్ము, ఇళ్ల స్థలాలు, భూమి లేని పేదలకు సంబంధించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, 2015లో 1787 కుటుంబాలకు అధికారులు ఇచ్చిన హామీల అమలు కోసం 2016లో పోలవరం ప్రాజెక్ట్ కోసం ఖాళీ చేయబడిన 7 (ఏడు) గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని, పోలవరం పంచాయతీలోని పునరావాస గ్రామంలో 190 ఇళ్లు నిర్మించారని, మంజూరైన జాబితాలో 17 మంది పేర్లను చేర్చాలని ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు.

# తిరుపతి ఎయిర్ పోర్ట్ లో..

## శ్రీవాణి ట్రస్ట్ కౌంటర్ ని పరిశీలించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



**తిరుపతి,(రాయల్ జర్నలిజం:** తిరుపతిలోని రేణిగుంట విమానాశ్రయంలో ఉన్న శ్రీవాణి ట్రస్ట్ కౌంటర్ ని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీవాణి ట్రస్ట్ ద్వారా టికెట్లు పొందుతున్న భక్తులతో మాట్లాడారు. భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, సదుపాయాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. విమానాశ్రయంలోని కౌంటర్లలో టికెట్ల పొందుతున్న భక్తులు టిటిడి ఛైర్మన్ ముందు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విమానాశ్రయంలోని కౌంటర్లో భక్తులు రోజు వారీ టికెట్లు ఎన్ని తీసుకుంటున్నారని కౌంటర్ సిబ్బందిని చైర్మన్ అడిగి తెలుసుకున్నారు.

# అర్జీల్ని 24 గంటల్లోపు..

# అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలి

## పెండింగ్ అర్జీలు పునరావృతం అయితే, అర్జీదారులతో అధికారులు మాట్లాడాలి

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 213 విజ్ఞప్తులు: జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం,:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను 24 గంటలలోపు ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాకుండా సంతృప్తి కరమైన నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్. ఈ మేరకు ఆయన జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కలెక్టర్ తో పాటు...జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, ఆర్డీవో శ్రీలేఖ, జివిఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను తెలుసుకుంటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కు అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**అధికారులతో సమీక్ష సమావేశం:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందుగా అధికారులతో జిల్లాకలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. అధికారులు అర్జీదారులతో స్వయంగా మాట్లాడి ఖచ్చితమైన సమాచారాన్ని అందించి, ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు అర్జీని స్వయంగా ఆడిట్ చేసి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు ఉన్నామనే విషయం అధికారులు అర్థం చేసుకుని, అదే స్ఫూర్తిని క్రింది స్థాయి సిబ్బందిలో నింపి త్వరిత గతిన, ఖచ్చితమైన సమాచారాన్ని అర్జీ దారులకు అందించి, అర్జీని ముగించాలన్నారు. అదే విధంగా 10 రోజుల్లోగా అర్జీలను పరిష్కరించాలన్నారు. పెండింగ్ వినతులు, పునరావృతం అయిన అర్జీలు, గ్రీవెన్స్ రిజిస్ట్రేషన్ తదితర అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 213 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 59 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 16, జీవీఎంసీ సంబంధించి 64 ఉన్నాయి. అలాగే, ఇతర విభాగాలకు సంబంధించి 74 వినతులు వచ్చాయి. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.

# ఇంధన పొదుపు సామాజిక బాధ్యతగా గుర్తించాలి

## జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్

**పుట్టపర్తి ,** సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇంధన పొదుపును సామాజిక బాధ్యతగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ తెలిపారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశ మందిరంలో ఏపీ ఎస్పీడీసీఎల్ శాఖ ఆధ్వర్యంలో ఇంధన పొదుపు పై ఈనెల 14 నుంచి 25 వరకు జరుగుతున్న అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ ఇంధన శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికలు, ఫ్లెక్సీలు, కరపత్రాల ప్రచార సామాగ్రిని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు తమ దైనందిన జీవితంలో ఇంధన పరిరక్షణ పై అవగాహన పెంచుకోవాలని సూచించారు.ముఖ్యంగా విద్యుత్ ఆదా అయ్యేవిధంగా పరికరాలను వాడాలని ముఖ్యంగా కరెంటుతో పని చేసే వాటర్ హీటర్లు, గీజర్లు బదులుగా సోలార్ తో పని చేసే వాటర్ హీటర్లను వాడినట్లయితే విద్యుత్ పొదుపు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. విద్యుత్ పొదుపు కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంధన శాఖ ఆధ్వర్యంలో ఇంధన పరిరక్షణ పై ప్రజలను చైతన్యవంతం చేసే దిశగా చిట్కాలను ప్రచార కరపత్రాలు, గోడ పత్రికలు, ఫ్లెక్సీ లు తదితర వాటిలో సూచించిన ఇంధన పొదుపు విషయాలను అవగాహన చేసుకుని పాటించాలన్నారు.ముఖ్యంగా అత్యవసర పనులకు మాత్రమే విద్యుత్ నుపొదుపుగా వినియోగించాలన్నారు. దీనివల్ల నాణ్యమైన విద్యుత్ అందరికీ అందుతుందన్నారు. అలాగే 5 స్టార్ రేటెడ్ గృహోప కరణాలు మరియు ఎల్ఈడి బల్బులు వాడడం వల్ల 30% పైగా విద్యుత్ ఆదా తో పాటు కరెంటు బిల్లు కూడా తగ్గుతుందని తద్వారా కాలుష్యాన్ని కూడా బాగా నివారించుటకు వీలుంటుందని , అందువలన కరెంటును ఆదా చేసి భావితరాలకు భరోసా ఇవ్వాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజలు ఇంధన పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కలిగి వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సూర్య ఘర్ లాంటి పథకాల ద్వారా లబ్ధి పొందాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయసారథి , పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్. ఇ. సురేంద్రబాబు, ఈ ఈ శివరాం, ఏ.ఈ. సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలి: డైరక్టర్ ప్రొఫసర్ బాలాజీ







**శ్రీకాకుళం**ప్రవీణ్ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని రాజీవ్ గాంధీ యూనివర్సిటి డైరక్టర్ ప్రొఫసర్ బాలాజీ సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సంతాప సభలో పాల్గొన్న ప్రొఫెసర్ బాలాజీ మాట్లాడుతూ, ప్రవీణ్ నాయక్ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని, అలాగే ప్రవీణ్ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. ఈ సంతాప సభకు సుమారుగా 2000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రవీణ్ నాయక్ పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని పరిపాలన అధికారి ముని రామ కృష్ణ, డీన్ మోహన్ కృష్ణ చౌదరి, వెల్ఫేర్ డీన్ గేదల రవి, వివిధ డిపార్ట్ మెంట్ అధికారులు యూనివర్సిటీ ఫ్యాకల్టీ ఉద్యోగులు సహ ఉద్యోగులు విద్యార్థులు పాల్గొని సంతాపం తెలిపారు.

# విద్యుత్ వినియోగం పై అవగాహన ఉండాలి : కలెక్టర్ తమీమ్ అన్సారియా




**ఒంగోలు** విద్యుత్ వినియోగం పై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా ఈ నెల 14 నుండి వారం రోజుల పాటు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను పురస్కరించుకుని సోమవారం ఉదయం ఒంగోలులోని విద్యుత్ భవనం నుండి ప్రకాశం భవనం వరకూ విద్యుత్ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, ప్రజల్లో విద్యుత్ వినియోగం పై అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా ఈ నెల 14 నుండి 20 వరకు వారం రోజుల పాటు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఈ రోజు విద్యుత్ వినియోగం పై ప్రజల్లో అవగాహన కల్పించుటకు ర్యాలీను నిర్వహించడంతో పాటు, ప్రతిజ్ఞ చేయిస్తున్నట్లు తెలిపారు. ఏ రంగమైనా అభివృద్ధి చెందాలంటే విద్యుత్ అవసరమన్నారు. నేడు సమాజంలో విద్యుత్ అవసరాలను దృష్టి లో వుంచుకుని విద్యుత్ ను పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ తరాల కోసం ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పైనా ఉందని, ప్రజలు విద్యుత్ వినియోగం పై అవగాహన చేసుకుని ఎల్ఈడి బల్బులు, స్టార్ రేటెడ్ ఉపకరణాలు వినియోగిస్తూ విద్యుత్ ను అదా చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రజలకు సూచించారు.ఈ ర్యాలీలో ఎపిసిపిడిసిఎల్ ఎస్.ఈ వెంకటేశ్వర రావు, విద్యుత్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, వివిధ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# సామాన్యులకు బ్యాంకింగ్ సేవలు అందించటమే లక్ష్యం

తాడేపల్లిగూడెంరాయల్ జర్నలిజం నవంబర్ 18 : సామాన్యుల జీవన ప్రమాణాలు మెరుగు పర్చడం లక్ష్యంగా విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ పనిచేస్తోందని బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్ర రావు పేర్కొన్నారు. సోమవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో విస్తరణలో భాగంగా తాడేపల్లిగూడెం లో 55 శాఖను ఈ నెల18 న ప్రారంభిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ 1916 లో విశాఖపట్నం లో ప్రారంభం అయ్యిందన్నారు. రూ4,243 కోట్లు డిపాజిట్లు, రూ3,386 కోట్లు రుణాలు ,రూ7,630 కోట్లు ఆర్థిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నామన్నారు.1 లక్షా 9 వేల మంది సభ్యులు తో రూ379 కోట్లు మూలధనం కలిగి ఉన్నామన్నారు.దేశంలో దేశంలో మొదటి15 స్థానాలలో ఉన్నామన్నారు. గత41 సంవత్సరాలలో 2019-20 కోవిడ్ సమయంలో మినహా మిగిలిన అన్ని ఆర్థిక సంవత్సరాలలో 10 నుండి 42 శాతం వరకు డివిడెండ్ సభ్యులకు అందించమన్నారు. డిపాజిట్లు పై అధిక వడ్డీ అందిస్తూ, తక్కువ వడ్డీ కి ఋణాలు అందిస్తున్నామన్నారు. సభ్యుల సంక్షేమం కోసం వ్యక్తిగత ప్రమాద భీమా పథకం, వైద్య ఖర్చులు చెల్లించడం, సభ్యులు మరణిస్తే వారి కుటుంబానికి ఆర్థిక సహాయం, సభ్యుల పిల్లలకు విద్యా, ప్రతిభా పురస్కారం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రుణాలు సక్రమంగా చెల్లించిన వారికి 4 శాతం వడ్డీ తిరిగి చెల్లించి ప్రోత్సాహ%శీ% అందిస్తున్నామన్నారు. ఆదివారం కూడా బ్యాంక్ సేవలు ఉంటాయన్నారు. శనివారం వారంతరపు సెలవుగా ఉంటుందన్నారు. ప్రాసెస్సింగ్ చార్జెస్, అప్రయిజర్ ఛార్జీస్ లేకుండా బంగారు రుణాలు అందిస్తామన్నారు. చిరు వ్యాపారులకు రోజు వారీ రుణాలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో బ్యాంక్ డైరెక్టర్ చిన్నం కోటేశ్వరరావు, ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి వి వి బి లక్ష్మీ, జోనల్ మేనేజర్ టి. ఆర్. ఠాగూర్, బ్రాంచ్ మేనేజర్ కె. ఎమ్. ఎస్. ఎస్. నారాయణ పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్ట్ పనుల పురోగతిపై సమీక్ష

లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్ అనుసంధానం చేసే పనులు పూర్తి చెయ్యడం, అందుకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పనులు పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. మెటీరియల్, ట్రెయిల్ రన్, సామాగ్రి తరలింపు అంశాల పై నిర్దుష్ట కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ఆచరణలో పెట్టడానికి అధికారులు, కాంట్రాక్టర్లు కట్టుబడి ఉండాలన్నారు. భూసేకరణ కి సంబంధించిన మానవ వనరులు మంజూరు చెయ్యడం జరుగుతుందని , పర్యవేక్షణా చెయ్యడం కోసం నిబద్ధత కలిగిన అధికారిని నియమిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. 26 జూన్ నాటికి భూసేకరణ సంబంధించి అన్ని పనులు పూర్తి చెయ్యాలని స్పష్టం చేశారు. మార్గదర్శకాలు మేరకు అవసరమైన అనుమతులు మంజూరు కు ప్రతిపాదనలు పంపడం జరగాల్సి ఉందన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులను వేగవంతం చేయాలని, అందుకు నిర్దేశించిన లక్ష్యాలను ముందుగా చెయ్యాల్సి ఉందన్నారు. వాస్తవంగా పనులు పూర్తి చెయ్యడం, అందుకు అనుగుణంగా నిర్దేశించుకున్న లక్ష్యాలను ఛేదించే క్రమంలో పోలవరం ప్రాజెక్ట్ ను ఒక ఐకానిక్ ప్రోజెక్ట్ గా ప్రత్యేక గుర్తింపు తీసుకొని రావాలని, అందుకు అనుగుణంగా పనులు చేపట్టాలని సూచించారు. పనుల విషయంలో, పునరావాస తదితర అంశాల ను సుప్రీం కోర్టు ఆదేశాల మేరకే పోలవరం ప్రాజెక్ట్ పనులు చేపట్టడం జరగాల్సిన అవసరం ఉందన్నారు.స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్ పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతానికి చెందిన పనులు, పనుల పురోగతి సంబంధించిన వివరాలు పిపిటి ద్వారా ముఖ్యమంత్రి కి వివరించారు. సాంకేతిక పరమైన అంశాలతో కూడిన నివేదికను సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రికి స్టేజ్ వారీగా వివరించడం జరిగింది.రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు, హౌసింగ్ %ఉ% సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. మనోహర్ , ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ , ఎమ్మెల్యే లు చిర్రి బాలరాజు, మిరియాల శిరీష దేవి, మద్దిపాటి వెంకట రాజు, బత్తుల బలరామ కృష్ణ, పితాని సత్యనారాయణ, చింతమనేని ప్రభాకర్ , కామినేని శ్రీనివాస్, కొలికపూడి శ్రీనివాస రావు , పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి సాయి ప్రసాద్, సలహాదారు %ఉ% ఇరిగేషన్ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎమ్. వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్లు వేట్రిసెల్వి , పి ప్రశాంతి, ఏ ఎస్ దినేష్ కుమార్, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ఎస్. రామ సుందర్ రెడ్డి, పి ఐ పి చీఫ్ ఇంజనీర్ కె. నరసింహా రెడ్డి, కేడీఎస్ సి ఈ బి. రాంబాబు , స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎనర్జీ కే. విజయనంద్, పీపీఏ మెంబర్ సెక్రటరీ ఎమ్. రఘురాం, మెగా డైరెక్టర్ సి హెచ్ పి సుబ్బయ్య, మెయిల్ సిఓఓ ఏ. సతీష్ బాబూ, మేసర్స్ బేయర్ మ్యాక్స్, జెసి పి. ధాత్రి రెడ్డి, అభిషేక్ గౌడ , పి వో ఐటిడిఏ పీవో అపూర్వ భరత్, సబ్ కలెక్టర్ కే. కల్పశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు 12 గంటల విద్యుత్ ఇవ్వాలి: మల్లిపూడి గణేష్



మండపేట( రాయల్ జర్నలిజం రైతులకు ప్రభుత్వం ఏడు గంటలు విద్యుత్ ఇస్తుందని చెబుతున్నారని వాస్తవానికి ఏడు గంటలు సరఫరా కావడం లేదని రైతులు ఆరోపించారు.మండపేట కు చెందిన రైతులు సోమవారం తహసిల్దార్ కార్యలయం లో ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. రైతులు మాట్లాడుతూ మండపేట అర్బన్, రూరల్ ప్రాంతాల్లో పంట పొలాల్లో వ్యవసాయ పనులు కోసం నీటి ఎద్దడి ఏర్పడిందన్నారు. విద్యుత్ సరఫరా లేకపొడవం తో ఇబ్బందులుఎదుర్కొంటున్నామన్నారు. వాస్తవానికి ఏడు గంటలు ఇస్తున్నామని చెబుతున్నారని ఇవ్వడం లేదని పేర్కొన్నారు.తమకు న్యాయం చేయాలని ప్రతి రోజూ పగలు 12 గంటలు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ కు కూడా వినతి పత్రాన్ని అందజేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు మల్లిపూడి గణేష్, సిద్దిరెడ్డి రామకృష్ణ, ముత్యాల ఆబ్బు, బొల్ల రామారావు, నిమ్మలపూడి వెంకట్రావు, పెద్ద సంఖ్య లో రైతులు పాల్గొన్నారు.

# దోమకాటు ప్రజారోగ్యానికి చేటు

తాడేప్లిగూడెం, డిసెంబర్ 16 : ప్రతి శుక్రవారం డ్రైడే పాటిద్దాం...దోమల ద్వారా వచ్చు వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా. బోదకాలు, మెదడువాపు వ్యాధి వంటి వ్యాధులు కు అరికడదా ంఈ రోజు పట్టణ ఆరోగ్య కేంద్రం కడకట్ల పరిధిలోని 28వ వార్డులో జరుగు తున్న వెక్టార్ కంట్రోల్ హైజీన్ కార్య క్రమములపై అవగాహన కార్యక్రమము లు మలేరియా సబ్ యూనిట్ అధికారి వై.వి.లక్ష్మణ రావు ఆధ్వర్యంలో లో జరిగాయి.సబ్ యూనిట్ అధికారి మాట్లాడుతూ దోమలు వృద్ధిచెందే ప్రదేశాల ను గుర్తించి వాటిని నిర్వీర్యం చేయుట ద్వారా దోమకాటు ద్వారా స్రవించే వ్యాధుల మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా,ఫైలేరియా,మెదడు వాపు వ్యాధి రాకుండా కాపాడు కోవచ్చునని పిలుపు నిచ్చారు. దోమల వృద్ధి చెందకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రతి శు క్రవారం డ్రైడే నిర్వహించాలని, డ్రై డే పాటించు విధానము: మన ఇంటిలోపల, బయట నిల్వ ఉన్ననీటిలో దోమ గ్రుడ్లు పెట్టును దోమ గుడ్ల నుండి లార్వానుండి దోమగా మారుటకు 10 రోజుల సమయం పట్టును లార్వా

# నేడు కౌన్సిల్ అభ్యర్ధన, సాధారణ సమావేశం: చైర్ పర్సన్ రాణి



మండపేట( రాయల్ జర్నలిజం ఈ నెల 17 మంగళవారం కౌన్సిల్ అభ్యర్ధన, సాధారణ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి తెలిపారు. గత నెల లో టిడిపి కౌన్సిలర్ లు అభ్యర్ధన రిక్విజిషెన్ సమావేశం ఏర్పాటు కు కమిషనర్ కు నోటీసులు ఇచ్చారు.ఈ నేపధ్యంలో గత నెల ఈ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. కాగా ఎమ్మెల్సీ ఎన్నిక కోడ్ తో వాయిదా పడింది. ఈ నేపథ్యంలో ఈ నెల 17 మంగళవారం ఉదయం 10.30 కు సమావేశం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి అధ్యక్షతన నిర్వహిస్తారు. ఇందులో గాంధీనగర్ రైతు బజార్ సమీపం లో శ్రీ దుర్గా దేవి ఆలయం కమ్యూనిటీ హాల్ కు స్థలం కేటాయింపు, నిధులు మంజూరు అంశాలు వున్నాయి. ఈ సమావేశం అనంతరం ఉదయం 11 గంటలకు మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహిస్తారు. పలు అభివృద్ధి, మాస్టర్ టౌన్ ప్లానింగ్ ఆమోదం వంటి 35 అంశాలు పొందు పరిచారు.వీటిపై కౌన్సిల్ చర్చించి నిర్ణయం తీసుకోనున్నారని చైర్ పర్సన్ తెలియజేశారు.

# ఆధార్ సెంటర్లు సద్వినియోగం చేసుకోవాలి: కమీషనర్



మండపేట( రాయల్ జర్నలిజంమండపేట పురపాలక సంఘ పరిధిలో ఈ నెల 17 నుండి 20 వ తేదీ వరకు, 26 నుండి 28 తేదీన వరకు ఆధార్ ప్రత్యేక క్యాం పులు నిర్వహిస్తున్నట్లు పుర పాలక సంఘం కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు. పట్టణ ప్రజలు ఆధార్ సెంటర్ లను సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. 0-6 వయసు గల చిన్నారులు బాల అధార్ , 6 సంవత్సరాల వయసు దాటిన చిన్నారులకు తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.17 ,18 న శ్రీ ప్రకాశం మున్సిపల్ స్కూల్ అంగన్వాడీ న్యూ కాలనీ లో కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.19,20 తేదీల్లో రావులపేట శ్రీ జనార్ధన మున్సిపల్ స్కూల్ లో నిర్వహిస్తారాన్నారు. ఈ నెల 26,27 న సత్య శ్రీ రోడ్ లోని ఎస్ ఎస్ వి వి హై స్కూల్ లో, 28 న హరిజన పేట బాపూజీ మున్సిపల్ స్కూల్ అంగన్వాడీ సెంటర్ లో నిర్వహిస్తున్నారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# 15 కోట్లు అవసరం అత్యంత ప్రభుత్వ ఆసుపత్రి గా త్వరిత గతిని నిర్మాణం

మండపేట (రాయల్ జర్నలిజం మండపేట పెద్ద కాల్వ వద్ద వెర్ హౌస్ గౌడన్ వద్ద అసంపూర్తి నిర్మాణం గా మిగిలిపోయిన వంద పడకల ఆసుపత్రి నిర్మాణం త్వరతిగతి న పూర్తి చేసేందుకు కృషి చేస్తానని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. రాజ్య సభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్ర బోస్, మండపేట చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి లతో కలిసి ఆసుపత్రి ని సందర్శించారు. ఈ సందర్భంగా వేగుళ్ళ మాట్లాడుతూ నాబార్డ్ నిధులు తో నిర్మించే బ్లాక్ నిర్మాణం పూర్తి కావడానికి మరో రూ 15 కోట్లు అవసరం అవుతాయని పేర్కొన్నారు. దీనికి సంబంధించి ప్రతిపాదనలు జిల్లా వైద్యాధికారి సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని పేర్కొన్నారు. అక్కడ నుండి నాబార్డ్ నిధులు విడుదల అయితే రాష్ట్రం లో అత్యాధునిక ఆసుపత్రి గా రూపాంతరం చెందుతుందని వెల్లడించారు. ఇప్పటి కే రాజ్యసభ సభ్యులు బోసు రు. 1.50 కోట్లు నిధులు ఇచ్చారని మరో 50 లక్షలు మంజూరు చేస్తానని ఆయన చెప్పారన్నారు. వీటితో ఆ బ్లాక్ నిర్మాణం పూర్తి అవుతుందన్నారు.అలాగే పురపాలక సంఘం సాధారణ నిధులు కోటి రూపాయలు మంజూరు కాగా మరో రూ 40 లక్షలు అదనం గా కేటాయిస్తామని దీంతో మరో బ్లాక్ కూడా పూర్తి అవుతుందన్నారు. ఈ రెండు బ్లాక్ లు పూర్తి అయితే ఇప్పుడు ఆలమూరు రోడ్ లో వున్న 30 పడకల ఆసుపత్రిని ఇక్కడికి బదిలీ చేస్తామని పేర్కొన్నారు. ఇక్కడ ఈ స్థలాన్ని సేకరించి వంద పడకల ఆసుపత్రి కి అంకురార్పణ చేసిన అప్పటి డిప్యూటీ సి ఏం, ఇప్పటి రాజ్య సభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్ర బోస్ కు నియోజక వర్గ ప్రజలు రుణపడి ఉంటారని బోస్ పై ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో వైసిపి



నాయకులు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, కౌన్సిలర్ లు, టిడిపి టౌన్ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డి.కార్తీక్ రెడ్డి,ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు స్వాగతం పలికిన బత్తుల



సీతానగరం (రాయల్ జర్నలిజం)పోలవరం ప్రాజెక్ట్ పర్యటన నిమిత్తం సోమవారం పోలవరం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ని గౌరవపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ .పోలవరం విజిట్ కి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో చీఫ్ మినిస్టర్స్ ప్రోగ్రామ్స్ కో-ఆర్డినేటర్ (మినిస్టర్) ఆయన రంజాన్ మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ . ఈ కార్యక్రమంలో జనసేన బిజెపి టిడిపి కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# కళాకారులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి

## సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు పలివెల



సీతానగరం (రాయల్ జర్నలిజం మండలంలోని సింగవరం గ్రామం బాదంశెట్టి కాలనీ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాల మాస్టీల కళాకారుల ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు హాజరై వారిని అభినందించి ఆ కళాకారులకు 4000 రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా పలివెల మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పూర్వపు కళలను జీవనోపాధిగా చేసుకుని సంచార జీవులుగా జీవించే ఇలాంటి వారికి ఇప్పటికైనా వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నానని ఆయన అన్నారు. మాదిగ,మాల మాస్టీలకు నేటికీ వికలాంగులు పెన్షన్ దొరకని సందర్భాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తక్షణమే స్పందించి కళాకారుల పెన్షన్ ఏర్పాటు చేయుటకు తగిన కృషి చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నానని పలివెల అన్నారు. ఇలాంటి నిరుపేద ప్రజలకు రాబోయే రోజుల్లో సిపిఐ ఎంఎల్ పార్టీ తరఫున సీలింగ్ భూములను అందించడానికి మా పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. మాల మాస్టీలు,మాదిగ మాస్టీలు బరువైన రాళ్లతో కళలను ప్రదర్శించడం వలన వీరి ఆరోగ్యం క్షీణించి పలు ప్రమాదాలు చోటుచేసుకోవడంతో వారి జీవితాలు చిన్నా భిన్నం అవుతున్నాయని అన్నారు. ప్రాచీన కలలకు జీవం పోస్తున్న కళాకారులను కూటమి ప్రభుత్వం ఆదుకోకపోతే రాబోయే రోజుల్లో కళాకారులందరినీ ఏకం చేసి కళాకారులకు అండగా నిలబడి ప్రజల పక్షాన కాళా రూపాల ద్వారా కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలపై తిరుగుబాటు చేస్తానని హెచ్చరించారు. కళాకారులు తమ స్వార్థం కోసం కాకుండా ప్రజలను చైతన్యం చేయాలనే సదుద్దేశంతో కళలను ప్రదర్శిస్తారని అన్నారు. కళాకారులందరికీ నేటి ప్రభుత్వం కళాకారులకు ఫించన్లు,ఉచిత బస్ సౌకర్యం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరుతున్నానని అన్నారు. అదే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు కళాకారులకు దక్కేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దే నాగరాజు, జిల్లా కమిటీ నెంబర్ నందమూరి చిట్టి స్వామి, రాజానగరం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పలివెల జ్యోతి,పెద్దాపురం నియోజకవర్గ అధ్యక్షుడు పలివెల లోకేష్, కణిదల రాధ,తెలగరాపు రమేష్,కొండేపూడి ఆదిలక్ష్మి,తామాడ నాగలక్ష్మి,వేటూరి పార్వతి, కళాకారులు కోరుకొండ మండల వెస్ట్ గానుగూడెం గ్రామానికి చెందిన సాహసాల విన్యాసాల బృందం కాకిభరిన్ టీం కాకి ఏసుబాబు,కాకి నూకరాజు, కాకి ఏసేబు,మల్లారెడ్డి గిరి కృష్ణ,నాగిరెడ్డి వెంకటేష్,మల్లి శెట్టి విజయకుమార్,మల్లిశెట్టి వెంకటేష్, మల్లిశెట్టి చంద్రుడు,కాకి జీవరత్నం,కాకి దేవుడు,పత్తి జగపతి,పత్తి సుబ్బారావు,కాకి కిరణ్,కాకి రాంబాబు,పత్తి చంద్రరావు గ్రామస్తులు సింగవరం బాదంశెట్టి కాలనీ అంబేద్కర్ యూత్,సబ్బితి కృష్ణంరాజు,సబ్బితి లక్ష్మణరావు, ఏనుగుపల్లి పాపారావు,సబ్బితి వీర్రాజు, పెనుగుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# చంద్రబాబు ధ్యాసంతా అదే.. ఓహో విజనరీ అంటారా?: వైఎస్ జగన్



అమరావతి : విజన్-2047 పేరిట చంద్రబాబు మరో మారు పబ్లిసిటీ స్టంట్‌కు దిగారన్నారు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ప్రజలను మభ్యపెట్టడానికి, మాయచేయడానికి ఇదొక ఎత్తుగడ మాత్రమేనన్నారు. ఆయన పాలన ఎప్పుడూ ప్రజలు తనకిచ్చిన ఐదేళ్ల కాలంలో తన మేనిఫెస్టోలో చెప్పినవాటి అమలు మీద ఎప్పుడూ ఉండదన్నారు. తన పరిపాలనలో మొత్తం మూడు విజన్లు ప్రకటించిన చంద్రబాబు చిరస్థాయిగా నిలిచిపోయే పని ఒక్కటైనా చేశారా ? అంటూ ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మండిపడ్డారు. ఇటీవల విడుదల చేసిన విజన్ 2047 ఓ పబ్లిసిటీ స్టంట్ అన్నారు. ప్రజల్ని మభ్యపెట్టడానికి, మాయ చేయడానికే ఇదంతా చేస్తున్నారని టార్గెట్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.. చంద్రబాబు అబద్ధాలతో ప్రజలకు నమ్మక ద్రోహం చేస్తున్నారని.. ఇప్పుడు విజన్-2047 విడుదల చేయడం మరో డ్రామాగా వ్యాఖ్యానించారు.'విజన్-2047 పేరిట చంద్రబాబు మరో మారు పబ్లిసిటీ స్టంట్‌కు దిగారు. ప్రజలను మభ్యపెట్టడానికి, మాయ చేయడానికి ఇదొక ఎత్తుగడ మాత్రమే. చంద్రబాబుగారి పత్రంలో రాష్ట్రం అవసరాలకు, ప్రజల అవసరాలకు చోటేలేదు, వాస్తవిక దృక్పథం అంతకన్నా లేదు. ఆయన పాలన ఎప్పుడూ ప్రజలు తనకిచ్చిన ఐదేళ్ల కాలంలో తన మేనిఫెస్టోలో చెప్పినవాటి అమలు మీద ఎప్పుడూ ఉండదు. ఎప్పుడూ ప్రజలను మోసం చేయడంమీదనే, ప్రజలను మాయ చేయడం మీదనే తన ధ్యాసంతా ఉంటుంది' అన్నారు.'1998లో కూడా చంద్రబాబు గారు విజన్-2020 పేరిట డాక్యుమెంట్ విడుదల చేశారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో అదొక చీకటి అధ్యాయం. రైతుల ఆత్మహత్యలు, పనుల కోసం వలసలు, ఉపాధిలేక, ఉద్యోగాల్లేక అష్టకష్టాలు, వీటన్నింటినీ దాచేసి చంద్రబాబుగారు తన విజన్ చుట్టూ నడిపించిన ప్రచారం అంతా ఇంతా కాదు. ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ విలువైన ఆస్తులను పప్పుబెల్లాల మాదిరిగా తన మనుషులకు కట్టబెట్టి అవినీతికి పాల్పడ్డారు. ఆ రోజుల్లో స్విట్జర్లాండ్‌కు చెందిన అప్పటి ఆర్థిక మంత్రి పాస్కల్ హైదరాబాద్ వచ్చిన సందర్భంలో విజన్ డాక్యుమెంట్లు పేరిట ఇలా అబద్ధాలు చెప్పేవారిని మా దేశంలో అయితే జైలుకో లేకపోతే ఆస్పత్రికో పంపిస్తామని కామెంట్ చేశారు. చివరకు ప్రజలు కూడా విజన్-2020 కాదు, "420" అంటూ చంద్రబాబును దుయ్యపట్టారు. 2014లోకూడా చంద్రబాబుగారు విజన్-2029 డాక్యుమెంట్ ప్రచార ఆర్భాటంగానే మిగిలిపోయింది' అని విమర్శించారు.'తన పరిపాలనలో మొత్తం 3 విజన్లు ప్రకటించిన చంద్రబాబు చిరస్థాయిగా నిలిచిపోయే పని ఒక్కటైనా చేశాడా? ప్రభుత్వానికి మేలు జరిగే విధంగా ఒక్క ప్రాజెక్టు అయినా కట్టాడా? ఒక్క పోర్టుకాని, ఫిషింగ్ హార్బర్లు కట్టాడా? ప్రభుత్వ రంగంలో ఒక్క మెడికల్ కాలేజీ అయినా కట్టాడా? స్కూళ్లు బాగుచేశాడా? ఆస్పత్రులు బాగు చేశాడా? వ్యవసాయరంగాన్ని బాగుచేశాడా? చెప్పుకోదగ్గ ఉద్యోగాలు ఇచ్చాడా? మానవవనరుల అభివృద్ధి మీద, వారి భవిష్యత్తుమీద ఒక్కపైసా అయినా ఖర్చుచేశాడా? ఒక్కటంటే ఒక్కటి కూడా చేయలేదు. ఎన్నికల్లో తానిచ్చిన మేనిఫెస్టోలో సూపర్‌సిక్స్ సహా ఇతర హామీలకు తూట్లు పొడుస్తూ మోసాలు, అబద్ధాలతో ప్రజలకు నమ్మక ద్రోహం చేస్తున్న చంద్రబాబు ఇప్పుడు మళ్లీ విజన్-2047 పేరిట డాక్యుమెంట్ విడుదల చేయడం మరో డ్రామా, స్టంట్ కాదా? ప్రజలకు తాను చేసిన వాగ్దానాలను గంగలో కలిపిన పాలకుడ్ని చీటర్ అంటారు కాని, విజనరీ అంటారా?'అని ప్రశ్నించారు.'చంద్రబాబుగారి పాలనలో, ఆయన గత 14 ఏళ్లకాలంలో కూడా ఎప్పుడూ రెవెన్యూ లోటే కనిపిస్తుందన్నమాట వాస్తవం కాదా? మరి ఇంకెక్కడి సంపద సృష్టి. ఆయన పాలించిన ఏ ఒక్క సంవత్సరంలోనైనా రెవెన్యూ మిగులు ఉందా? ఆయనకు సంపద సృష్టించే శక్తి లేదు, సమగ్రమైన ఆర్థిక నియంత్రణ కూడా లేదు. ఇప్పుడు విజన్-2047 ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లు చేస్తానంటూ చంద్రబాబు చెప్పడం కూడా కట్టుకథ కాదా? సహజంగా ఏ రాష్ట్రంలోనైనా కాలం గడుస్తున్న కొద్దీ ఆర్థిక వ్యవస్థ పెరుగుతూ వస్తుంది. ఇప్పటినుంచి వచ్చే 10ఏళ్లు తీసుకున్నా లేక గతంలో 10 ఏళ్ల లెక్కలు తీసుకున్నా ఏ రాష్ట్రమైనా, ఏ దేశమైనా ద్రవ్యోల్బణం వల్ల, సహజంగా వచ్చే పెరుగుదల వల్ల వృద్ధిచెందుతూ ఉంటుంది. కానీ సంపద సృష్టి ఎప్పుడూ చేయని బాబుగారు, ఎప్పుడూ ప్రభుత్వ ఆస్తులను అమ్మేసి సంపద ఆవిరి చేసే ఈ బాబుగారు, ఆ పెరుగుదల తన వల్లే అని చెప్పుకుంటూ ఉంటారు. అందుకే ఈ మోసగాడిని మాత్రమే "420" అని అంటారు'అంటూ ఘాటుగా స్పందించారు.'ఈ రాష్ట్రంలో నెలకొన్న సమస్యలకు దీర్ఘకాలిక పరిష్కారం చూపుతూ అసమానతలు రూపుమాపి, అందరికీ సమాన అవకాశాలు కల్పించి, సుస్థిర అభివృద్ధి దిశగా వైయస్సార్‌సీపీ హయాంలో అనేక చర్యలు తీసుకున్నాం. విద్యారంగంలో సీబీఎస్ఈ, ఐబీ, పిల్లలకు ట్యాబులు, వ్యవసాయంలో ఆర్బీకే వ్యవస్థను, ఈ క్రాప్, ఫాంగేట్ వద్దే ఎంఎస్‌పీకి పంటల కొనుగోళ్లు, ఆరోగ్యరంగంలో నాడు నేడు ద్వారా ఆసుపత్రుల బలోపేతం, కొత్తగా ప్రభుత్వ రంగంలో 17 మెడికల్ కాలేజీలు, ఫ్యామిలీ డాక్టర్, విలేజ్ క్లినిక్‌లు, ఉపాధికల్పనా రంగంలో మైక్రో సాఫ్ట్ తో నైపుణ్యాభివృద్ధి, ఎడెక్స్ తో ఒప్పందం ద్వారా అత్యాధునిక కోర్సుల్లో శిక్షణ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టాం. వైయస్సార్సీపీ ప్రభుత్వంలో అమలు చేసిన ఈ పథకాలు, కార్యక్రమాలను చంద్రబాబుగారు నీరుగారుస్తున్నారు, రద్దు చేస్తున్నారు. విద్య, వ్యవసాయం, ఆరోగ్యం, ఉపాధి కల్పన, సుపరిపాలనలో తీసుకున్న విప్లవాత్మక సంస్కరణలు ఎన్నింటినో దెబ్బతీశారు. ప్రభుత్వంలో సృష్టించిన ఆస్తులను తన మనుషులకు అమ్మేయడానికి ప్రయత్నిస్తున్నారు. సమాజంలో కింద ఉన్నవారికి చేయూత ఇచ్చి వారిలో జీవన ప్రమాణాలు పెంచి పేదరికాన్ని నిర్మూలించే దిశగా అమలుచేసిన కార్యక్రమాలన్నింటినీ తీసివేసి, పేదలను మరింత పేదవాళ్లుగా చంద్రబాబు తయారు చేస్తున్నాడు. మరి చంద్రబాబుకు విజన్ ఉందని ఎలా అనుకుంటారు?'అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

# తిరుమల ఆలయానికి భక్తుడి భారీ విరాళం.. కళ్లు చెదిరే మొత్తం, ఎంతంటే.. పనులు పూర్తి



అమరావతి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీవారి అంతరాలయం స్వర్ణ శోభితమైంది. స్వామివారి భక్తులకు కనువిందు చేస్తోంది. కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, బొమ్ములూరుకు చెందిన దీపక్ నెక్స్‌జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం, డైరెక్టర్లు రూ.1,64,19,411తో స్వామి అంతరాలయానికి బంగారు తాపడాన్ని చేయించారు. స్వర్ణ కాంతులతో ధగధగలాడుతున్న వాకిలి నుంచి చిన వెంకన్నను దర్శించుకుం టున్నారు భక్తులు. శని, ఆదివారాలు, భక్తులు భారీగా తరలి వస్తున్నారు.ద్వారకా తిరుమల ఆలయానికి భక్తుడు భారీ విరాళం అందించారు. వేంకటేశ్వరస్వామి గర్భాలయం పసిడి కాంతులతో సరికొత్తగా కనిపిస్తోంది. అంతరాలయాన్ని స్వర్ణశోభితం చేయడానికి కృష్ణా జిల్లా బాపులపాడు మండలం బొమ్ములూరుకు చెందిన దీపక్ నెక్స్‌జెన్ ఫీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ భారీ విరాళాన్ని అందించింది. ఆ సంస్థ ఎండీ అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం, డైరెక్టర్లు కలిపి ఏకంగా రూ.1.64 కోట్లు ఖర్చు చేశారు. ద్వారకా తిరుమల శ్రీవారి గర్భగుడి బంగారు రేకులతో శిల్పకళ ఉట్టిపడేలా తయారు చేయించారు.2021లో జిల్లా రైస్‌మిల్లర్ల అసోసియేషన్ దాదాపు 265 గ్రాముల బంగారంతో పాటుగా 148 కేజీల రాగి రేకులు అందజేశారు. వీటితో ఆలయ ప్రధాన ముఖద్వారానికి, తలుపులు, అంతరాలయ ద్వారానికి బంగారు తాపడం చేయించారు. బంగారు వాకిలిని ఆలయ ఛైర్మన్ రాజా ఎస్వీ సుధాకరరావు, అనువంశిక ధర్మకర్త ఎస్వీ నివృతరావు అక్టోబరు 4న ప్రారంభించారు. స్వర్ణశోభిత బంగారువాకిలి, శ్రీవారి ఆలయ విమాన గోపురం కూడా స్వర్ణమయం చేయడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. దాతల సహకారంతో దేవస్థానం ఇప్పటికే స్వామివారి వాకిలిని దాదాపుగా స్వర్ణ మయం చేశారు.బంగారు వాకిలి నుంచి ధగధగలాడుతూ దేదీప్యమానంగా వెలుగొందుతున్న చిన వెంకన్నను దర్శించుకుని భక్తులు తన్మయత్వం పొందుతున్నారు. నిత్యం వేలాది భక్తులతో కళకళలాడే శ్రీవారి ఆలయం శని, ఆదివారాల్లో మాత్రం రద్దీ పెరుగుతోంది. భక్తుల రద్దీకి అనుగుణంగా దాతలు సైతం స్పందించి ఆలయ అభివృద్ధిలో భాగస్వాములవు అవుతున్నారు. శ్రీవారికి బంగారు వాకిలి ఏర్పాటు చేసేందుకు పలువురు దాతలు సాయం అందించారు.మరోవైపు ద్వారకా తిరుమల అంతరాలయం ముందు పద్మావతి, ఆండాళ్ అమ్మవార్లు ఎదురుగా ఉన్న స్తంభాలకు ఇదే తరహాలో గోల్డ్ కోటెడ్ చేయించాలని భావిస్తున్నారు. త్వరలో ఒక దాత సహాయంతో పనులు ప్రారంభించనున్నట్లు సమాచారం. అంతేకాదు విమాన గోపుర స్వర్ణమయ పథకం ద్వారా భక్తుల నుంచి దేవస్థానం విరాళాలను సేకరిస్తున్న సంగతి తెలిసిందే. విమాన గోపురాన్ని సైతం స్వర్ణమయం చేస్తే చినవెంకన్న ఆలయం అద్భుతంగా ఉంటుందంటున్నారు.

**ఇటీవల ద్వారకా తిరుమలలో డ్రోన్ కలకలం**

ద్వారకా తిరుమల చిన్న వెంకన్న ఆలయంలో డ్రోన్ కెమెరా కలకలం రేపింది. శ్రీవారి క్షేత్ర డ్రోన్ విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఓ యూట్యూబర్ పట్టపగలు క్షేత్రంపై డ్రోన్ ఎగురవేశారు.. ఆ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆలయ అభివృద్ధి పనులు కూడా వీడియో రికార్డు అయ్యాయి. ఆలయంలో నిబంధనల్ని ఉల్లంఘించి.. నిషేధిత ప్రాంతంలో డ్రోన్ ఎగురవేశారు.. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న ఆలయ అధికారులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు కూడా నమోదు చేసిన సంగతి తెలిసిందే..

# ఏపీపై అల్పపీడనం ప్రభావం.. ఈ జిల్లాల్లో వర్షాలు



అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో నేడు అల్పపీడనం ఏర్పడనుంది. రెండు రోజుల్లో పశ్చిమ వాయవ్యంగా పయనించి మరింత బలపడే క్రమంలో తమిళనాడు తీరం దిశగా వస్తుందని అంచనా వేస్తున్నారు. ఉత్తర తమిళనాడులో తీరం దాటితే కోస్తాపై ప్రభావం రెండు, మూడు రోజుల వరకు ఉంటుందని.. దీనిపై సోమవారం నాటికి మరింత స్పష్టత వస్తుందని చెబుతున్నారు. అల్పపీడనం ప్రభావంతో మంగళవారం నుంచి నుంచి గురువారం వరకు వర్షాలు పడతాయంటున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఇవాళ అల్పపీడనం ఏర్పడుతుందని అంచనా వేస్తున్నారు. రెండు రోజుల్లో తీవ్ర అల్పపీడనంగా బలపడి.. పశ్చిమ-వాయవ్య దిశగా పయనిస్తూ తమిళనాడు తీరం వైపు వెళ్లే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ ప్రభావంతో మంగళవారం నుంచి గురువారం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయంటున్నారు. ఇవాళ నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో తేలికపాటి వానలు పడతాయంటున్నారు మంగళవారం ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలు.. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, పశ్చిమగోదావరి, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని అంచనా వేస్తున్నారు. అలాగే మిగిలిన అన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలకు అవకాశం ఉందని భావిస్తున్నారు. బుధవారం తమిళనాడు, గురు, శు క్రవారాల్లో ఒడిశాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలకు అవకాశం ఉందంటున్నారు. బుధ, గురువారాల్లో సముద్రం అలజడిగా మారుతుందని.. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు సూచిస్తున్నారు. ఏపీలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయన్న అంచనాలతో వరి, పత్తి, పొగాకు, ఇతర పంటలు సాగుచేస్తున్న రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు అధికారులు. ముఖ్యంగా వరి కోతలను రెండు, మూడు రోజులపాటు వాయిదా వేసుకోవాలని.. ఇప్పటికే కోత కోసి పొలాల్లో ఉన్న వరి పనలను కుప్పలుగా వేసుకోవాలని సూచనలు చేస్తున్నారు.మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత పెరిగింది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. గత రెండు రోజులుగా కొన్ని జిల్లాల్లో చలిగాలులు వీస్తున్నాయి. అలాగే ఉదయం 9 గంటల వరకు పొగమంచు తీవ్రత కనిపిస్తోంది. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, కాకినాడ, చిత్తూరు, శ్రీ సత్యసాయి, అనంతపురం, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఉష్ణోగ్రతలు తగ్గాయి. మరో రెండు రోజులు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఒక్కసారిగా చలి పెరగడంతో చిన్నపిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఇబ్బందిపడుతున్నారు. దట్టంగా పొగమంచు కురుస్తుండటంతో వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు.

# నేషనల్ హైవేలుగా రాష్ట్ర రోడ్లు.. ఈ 16 మార్గాల్లోనే, దూసుకెళ్లిపోవచ్చు..!



హైదరాబాద్ : తెలంగాణలోని రాష్ట్ర రహదారులకు మహర్దశ పట్టనుంది. రాష్ట్ర రోడ్లను నేషనల్ హైవేలుగా అప్‌గ్రేడ్ చేయనున్నారు. ఈ మేరకు తెలంగాణ సర్కార్ నివేదికలు రూపొందిస్తోంది. నివేదికలను కేంద్రానికి సమర్పించనుండగా.. కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాత అప్‌గ్రేడ్ చేయనున్నారు. తద్వారా రోడ్ల కనెక్టివిటీ, అభివృద్ధి జరగనుంది. తెలంగాణలోని రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇప్పటికే రాష్ట్రంలో అనేక కొత్త రహదారులు నిర్మిస్తుండగా.. మరికొన్ని రహదారుల విస్తరణ పనులు చేపట్టారు. హైదరాబాద్-విజయవాడ సహా రాష్ట్రంలోని ముఖ్య రహదారుల విస్తరణకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ కేంద్రంతో సంప్రదింపులు జరుపుతోంది. పలు రోడ్ల విస్తరణకు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర రోడ్లను నేషనల్ హైవేలుగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రాష్ట్ర అభివృద్ధిలో రహదారులు కీలక కావటంతో ఆయా రోడ్లను అప్‌గ్రేడ్ చేసేందుకు కసరత్తు ముమ్మరం చేశారు.తెలంగాణ వ్యాప్తంగా 16 ప్రాంతాల్లో 1,767 కిలోమీటర్ల మేర రోడ్లను నేషనల్ హైవేలుగా అప్‌గ్రేడ్ చేయటం లేదా జాతీయ రహదారులకు కనెక్ట్ చేయాలని రేవంత్ సర్కార్ ఆలోచన చేస్తోంది. ఈ మేరకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (%చీనూ×%) మార్గదర్శకాలకు అనుగుణంగా ఆయా రోడ్ల వివరాలతో నివేదికలు సిద్ధంచేసి మరోసారి కేంద్రానికి ఇచ్చేందుకు తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ ఏర్పాట్లు పూర్తిచేసింది. ఈ మేరకు త్వరలో కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి సమర్పించేందుకు అధికారులు ఏర్పాట్లు చేసింది.కాగా, ఈ రోడ్లను రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలు, ప్రముఖ దేవాలయాలను కనెక్ట్ చేసేలా రూపొందించారు. మ్నెత్తం 16 రోడ్లకు సంబంధించిన ఆకృతులతో ఆ నివేదికలు సిద్ధం చేసారు. ఈ రహదారులు పూర్తయితే వేగంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరుకోవచ్చు. ఆయా ప్రాంతాలకు కనెక్టివిటీ పెరగటంతో పాటు అభివృద్ధి కూడా వేగంగా జరగనుంది.

జాతీయ రహదారులుగా మార్చనున్న రాష్ట్ర రోడ్లు

చౌటుప్పల్(ఎన్‌హెచ్-65) -అమనగల్లు-షాద్ నగర్-సంగారెడ్డి(ఎన్‌హెచ్-65)

పుల్లూరు(ఎన్‌హెచ్-44)- అలంపూర్-జెట్‌ప్రోల్-పెంట్లవల్లి-కొల్లాపూర్-లింగాల-అచ్చంపేట- డిండి(ఎ న్‌హెచ్-765) -దేవరకొండ(ఎన్‌హెచ్-167)-మల్లేపల్లి-నల్గొండ(ఎన్‌హెచ్-565)

భువనగిరి (ఎన్‌హెచ్-163)- చిట్యాల (ఎన్‌హెచ్-65)

మరికల్(ఎన్-167) నారాయణపేట-రాంసముద్ర(ఎన్-150)

భూత్పూర్-నాగర్ కర్నూల్-మన్ననూర్-మద్దిమడుగు-గంగాలకుంట-శ్రీగిరిపాడు

పెద్దపల్లి - కాటారం(ఎన్‌హెచ్-353సీ)

వనపర్తి-కొత్తకోట-గద్వాల-మంత్రాలయం(ఎన్‌హెచ్-167)

మన్నెగూడ(ఎన్‌హెచ్-163) -వికారాబాద్-తాండూరు-జహీరాబాద్-బీదర్ (ఎన్‌హెచ్-50)

ఎర్రవల్లి చౌరస్తా(ఎన్‌హెచ్-44)- గద్వాల-రాయచూరు (ఎన్‌హెచ్-167)

జగిత్యాల(ఎన్‌హెచ్-63) - పెద్దపల్లి - కాల్వశ్రీరాంపూర్ - కిష్టంపేట-కాల్వపల్లి-మోరంచపల్లి- రామప్ప దేవాలయం-జంగలపల్లి(ఎన్‌హెచ్-163)

సారపాక(ఎన్‌హెచ్-30) -ఏటూరునాగారం(ఎన్‌హెచ్-163)

కరీంనగర్(ఎన్‌హెచ్-563) - రాయపట్నం (ఎన్‌హెచ్-63)

కరీంనగర్(ఎన్‌హెచ్ 563 కూడలి)- సిరిసిల్ల-కామారెడ్డి- ఎల్లారెడ్డి-పిట్లం (ఎన్‌హెచ్161)

సిరిసిల్ల(ఎన్‌హెచ్ 65బీ)- వేములవాడ-కోరుట్ల

దుద్దెడ(ఎన్‌హెచ్-365బీ) - కొమురవెల్లి - యాదగిరిగుట్ట- రాయగిరి చౌరస్తా

జగ్గయ్య పేట(ఎన్‌హెచ్-65) -వైరా - కొత్తగూడెం(ఎన్‌హెచ్-30)

# Syria's collapse: Foreign meddling and economic ruin

As allies like Iran pressured Assad for reforms, and Western nations explored conditional sanctions relief, Syria became a battleground of competing geopolitical manoeuvringBy the end of November, the situation in Syria was dire. Government forces were on the brink of exhaustion, stretched thin by an economic crisis that spiralled out of control. Soldiers earned a paltry $7 a month, with even high-ranking officers receiving only $40. This was in blunt contrast to militia fighters funded by external powers, who earned up to $2,000 monthly. This glaring disparity revealed not just economic fault lines but the extent of foreign intervention sustaining these militias. Meanwhile, protests erupted across Suwayda province, historically a stronghold of Assad support, highlighting widespread famine, collapsing services, and the devaluation of the Syrian pound. Discontent was palpable, threatening to upend the regime's fragile grasp on power.Iran, Syria's long-time ally, reportedly pressured Assad to address these challenges. Tehran's warnings accentuated the erosion of public trust and a crumbling economy, urging decisive action. Yet Assad seemed increasingly aloof, allegedly seeking new alliances with Gulf nations, hoping these relationships would secure his future.By December, reports emerged that the United States and the United Arab Emirates were considering lifting sanctions on Assad—but only if he severed ties with Iran and halted arms transfers to Hezbollah. This diplomatic manoeuvre was a calculated strategy to weaken Assad's regime further. Relief from Caesar sanctions was an unlikely prospect given Washington's decade-long effort to dismantle the Assad family rule. The outcome was preordained: Assad was isolated, and the geopolitical chessboard advanced.The trajectory of Assad's downfall mirrors a broader pattern in Western foreign policy. Leaders once celebrated as reformers—from Saddam Hussein to Muammar Gaddafi—are vilified when their geopolitical utility wanes. Assad, who was once lauded for fostering coexistence among Syria's religious and ethnic groups, became the West's pariah.In 2010, Syria was a stable nation, ranked seventh on The New York Times' "31 best places to visit." Assad met with Queen Elizabeth, hosted Nancy Pelosi, and welcomed Pope John Paul II. Yet the West's affection was short-lived. As geopolitical calculations shifted, Assad's regime was recast as the antithesis of democracy, paving the way for intervention. The Syrian conflict was never just a civil war. It was a proxy war fueled by external actors. Over 100,000 jihadists were funnelled into Syria, backed by a coalition of nations. The United States, Israel, Saudi Arabia, and Qatar allegedly provided financial and logistical support.Turkey and Jordan facilitated arms shipments and fighter transport. Western media amplified anti-Assad narratives, while the UK-backed White Helmets shaped public perceptions. Each player pursued its agenda, yet all converged on a singular goal: regime change. The motivations driving this coalition were diverse. The United States and Israel sought regional hegemony, neutralising perceived threats while advancing the Greater Israel project. Qatar's pipeline ambitions clashed with Assad's preference for an Iranian alternative, further entrenching divisions.These dynamics turned Syria into a battleground for competing interests, with devastating consequences for its people.By late 2013, the influx of foreign fighters intensified. Western nations grappled with their citizens joining extremist groups in Syria. The UK reported approximately 600 fighters, while France contributed around 1,200.Belgium, the Netherlands, and Sweden also faced significant outflows. However, the greatest contributions came from West Asia and North Africa, with Tunisia leading at 3,000 fighters, followed by Saudi Arabia at 2,500.Russia's involvement, particularly from regions like Chechnya, underscored the conflict's global reach. The arms supply chain further exacerbated the war. Gulf states like Qatar and Saudi Arabia allegedly supplied weapons, supported by over 160 military cargo flights. These arms, transported through Turkey and Jordan, sustained rebel factions. European nations, such as Croatia, indirectly contributed by routing surplus weapons through Jordan. This complex web of arms smuggling empowered extremist groups, further destabilising Syria. Western hypocrisy was stark.While denouncing Assad's regime, the United States supported "moderate rebels" aligned with Al Qaeda and ISIS. Declassified documents revealed this duplicity. In 2012, General Michael Flynn's memo to the Pentagon warned that the opposition included jihadist factions. Similarly, Hillary Clinton's advisor, Jake Sullivan, acknowledged in an email that "Al Qaeda is on our side in Syria." The West's support for these groups undercut its claims of promoting democracy, revealing a strategy rooted in destabilisation. Atrocity propaganda became a central tool in the anti-Assad narrative. Staged chemical attacks, amplified by the White Helmets, justified military intervention.Western media perpetuated these fabrications, obscuring the reality on the ground. Idlib province, under "rebel" control, became a dystopian preview of Syria's potential future: public executions, forced veiling of women, and sectarian slogans. This grim reality highlighted the consequences of regime change.Operation Timber Sycamore, the CIA's covert programme, exemplified Western duplicity. Billions of dollars in weapons were funnelled to extremist factions, prolonging the war.The irony was stark: the West, claiming to combat terrorism, empowered the very groups destabilising the region. Syria's devastation became a witness to the destructive nature of interventionist policies. Syria's collapse parallels other Western interventions. Iraq's 2003 invasion, justified by the false pretext of weapons of mass destruction, left the nation in tatters. Libya, once Africa's wealthiest country, descended into anarchy following Gaddafi's overthrow—these interventions, framed as humanitarian missions, unleashed chaos, empowering extremist factions and creating power vacuums.The broader motivations behind these actions lie in geopolitics.Syria's strategic location, its role as a buffer between Iran and Israel, and its proximity to oil-rich regions made it a prime target. The West's desire to reshape the region's political structure has driven decades of intervention, often with catastrophic consequences. Meanwhile, allies like Saudi Arabia and Turkey, despite their human

# A forgotten crisis amid global turmoil

In a world dominated by geopolitical rivalries, economic uncertainties and environmental degradation, food security concerns are relegated to backgroundWorld politics today faces a myriad of challenges, including cyber fraud, widespread corruption, transnational terrorism, and the relentless use of weapons of mass destruction in regional conflicts such as the West Asian crises and the ongoing Ukraine-Russia war. These issues are compounded by a refugee crisis of enormous proportions, environmental degradation, and the growing frequency of natural disasters. Among these pressing concerns, food security remains a critical yet often overlooked challenge that affects nations worldwide.Food security, as defined by the Food and Agriculture Organization (FAO) of the United Nations at the 1996 Rome World Food Summit, exists when "all people, at all times, have physical and economic access to sufficient, safe, and nutritious food that meets their dietary needs and food preferences for an active and healthy life." This definition underscores the importance of not only physical availability but also economic access to food, emphasising both quantity and nutritional quality.According to the FAO's Food Insecurity Scale, over half of the population in low-income countries lives under food-insecure conditions, with about one-third facing severe crises. Globally, approximately 789 million people lack adequate food, and this number rises to an alarming 2.4 billion when micronutrient deficiencies are considered. Food security issues can be categorised into two broad areas: quantity and quality. These challenges encompass five key dimensions: food availability, price volatility, inclusive access, proper utilisation, and stability. Price volatility, particularly in low-income countries, exacerbates food insecurity as most people lack the resources to access nutrient-rich food. Recognising the severity of global food insecurity, the United Nations included food security among its 17 Sustainable Development Goals (SDGs) in the 2015 '2030 Agenda'. The second SDG aims to "end hunger, achieve food security and improved nutrition, and promote sustainable agriculture." Complementary goals, such as SDG 6 ("Ensure availability and sustainable management of water and sanitation for all") and SDG 12 ("Ensure sustainable consumption and production patterns"), further emphasize the need for sustainable practices in achieving food security. Governments worldwide have been urged to align their food and agriculture policies with these goals to ensure their populations receive adequate, nutritious food in a sustainable manner.Food insecurity leads to numerous problems at both household and societal levels. Household food insecurity, for instance, has been linked to suboptimal sleep patterns and reduced immunity against diseases.To address these issues, the United Nations reaffirmed its commitment to safe and nutritious food access during the 2012 UN Conference on Sustainable Develop ment. This commitment was encapsulated in the 'Future We Want' document. The conference also saw the launch of the



'Zero Hunger Challenge' (ZHC) by then-UN Secretary-General Ban Ki-moon, aiming to eliminate hunger and malnutrition globally by 2030. A cornerstone of the ZHC is the goal to make "all food systems sustainable," encompassing clean water, sustainable energy, responsible food consumption and production, and climate action—achievable through national policies and international cooperation.The 1987 Brundtland Report, titled Our Common Future, defined sustainable development as "development that meets the needs of the present without compromising the ability of future generations to meet their own needs." India, since its independence in 1947, has made significant strides in building food security by establishing agricultural institutions such as the Indian Agricultural Research Institute under the guidance of the Indian Council of Agricultural Research (ICAR).Advancements in genetic engineering and biotechnology hold promise for addressing agricultural challenges, improving food quality, and increasing global food availability. However, concerns persist about biosafety risks posed by genetically modified organisms (GMOs). Proper handling, transfer, and disposal of these organisms, as recommended by global institutions like the World Bank, are critical to ensuring safety.The world is currently mired in geopolitical rivalries, with nations prioritising dominance over addressing pressing issues such as hunger, poverty, environmental degradation and unemployment. Biotechnology, if harnessed effectively, can address these challenges by creating opportunities for producing higher-quality food, reducing pollution, generating jobs, and fostering economic growth. This, in turn, could promote international cooperation and reduce global tensions, paving the way for peace. Investments in research and development can yield innovative solutions to hunger, malnutrition and food adulteration, transforming biotechnology into a force for global good.However, two major apprehensions regarding biotechnology persist. First, it may deepen the divide between developed and developing nations. Second, globalisation could threaten the survival of indigenous food industries. Despite these concerns, the potential benefits of biotechnology in transforming global food and energy systems into a philanthropic movement cannot be overlooked. Food security initiatives must rise above geopolitical rivalries, embracing inclusivity and shared responsibilities. India, with its emphasis on inclusive diplomacy, has the potential to play a pivotal role in this endeavor.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# NSA Ajit Doval to Visit China for Crucial Talks Under Special Representatives Mechanism



Ajit Doval, India's National Security Adviser, is poised to head to China in the near future with the purpose of advancing discussions aimed at resolving the protracted border dispute between the two nations. This move comes after a successful disengagement of forces along the Line of Actual Control (LAC), according to sources familiar with the situation. The anticipation around Doval's visit underscores a significant step towards addressing the decades-long standoff that has frequently strained India-China relations.The visit, which is in the process of being scheduled, could see Doval in Beijing either by the end of the year or in early January for discussions under the Special Representatives mechanism on the border issue. This mechanism was established in 2003 with the goal of outlining a settlement for the boundary dispute. Doval's Chinese counterpart in these discussions is Wang Yi, the Chinese foreign minister, marking a continuation of their dialogue since their last encounter in September.Doval and Wang Yi last convened on the sidelines of a meeting in St. Petersburg on September 12. Their discussions were pivotal in finalizing the arrangements that led to the October 21 agreement on the disengagement of frontline forces at Demchok and Depsang, two critical friction points. This upcoming meeting of the Special Representatives will build on recent high-level engagements between the two countries, including meetings between Prime Minister Narendra Modi and Chinese President Xi Jinping, and between the external affairs and defence ministers of the two nations.Since its inception, the Special Representatives mechanism has conducted 22 formal rounds of talks, the most recent being in 2019. It was specifically created to explore solutions for the border dispute. The mechanism has been instrumental, particularly during the military standoff beginning in April-May 2020, in attempting to de-escalate tensions. Talks under this framework have been crucial, especially in the wake of the Galwan Valley clash in June 2020, which resulted in casualties on both sides and significantly deteriorated India-China relations to a nadir not seen since the 1962 border conflict.In the aftermath of the recent disengagement, there's cautious optimism about further thawing in the bilateral relationship. Prime Minister Modi and President Xi's decision to revive dialogue mechanisms such as the Special Representatives talks during their October meeting has been a pivotal moment in this process. Following their decision, the Working Mechanism for Consultation and Coordination (WMCC) on India-China border affairs convened in New Delhi on December 5, reinforcing the commitment to maintain peace along the disputed frontier in accordance with existing bilateral agreements and protocols.

# Narayana Murthy Defends 70-Hour Workweek Again, Urges Young Indians To Embrace Hard Work

Infosys co-founder Narayana Murthy has once again defended his comment about working a 70-hour week.Speaking during a visit to Kolkata, which he described as "the most cultured place in the entire country," he stated that young people must understand the importance of hard work in helping make India the leading nation"At Infosys, I said we will compare ourselves with the best global companies. Once we compare ourselves with the best, I can tell you that we Indians have a lot to do. We must set our aspirations high because 800 million Indians receive free rations, meaning they are in poverty. If we are not willing to work hard, who will?" Murthy said at the Indian Chamber of Commerce centenary event. He was speaking alongside RPSG Group chairman Sanjiv Goenka.Reflecting on the experiences that led him to become an entrepreneur, Murthy shared that he was once a Leftist during Jawaharlal Nehru's tenure as Prime Minister when the Indian Institutes of Technology were established."My father used to talk about the extraordinary progress happening at the time, and we were all supporters of Nehru and socialism. I had the chance to work in Paris in the early 70s, and I was confused. The West criticised India as filthy and corrupt, while in my country there was poverty and the roads were full of potholes," he recalled."In the West, everyone was reasonably prosperous, and trains ran on time, which led me to believe they couldn't be wrong. I met the leader of the French Communist Party, and although he answered my questions, I was not satisfied. I realised the only way to fight poverty was to create jobs that lead to disposable incomes. The government has no role in entrepreneurship. Entrepreneurs build a nation by creating jobs, wealth for investors, and taxes."

# Delhi-Mumbai Expressway Construction Halted: Villagers Protest Crop Losses In Gujarat



Delhi-Mumbai Expressway Construction


In a significant development, construction of the Delhi-Mumbai Expressway has come to a halt after representatives from 14 villages in Dahod district, Central Gujarat, collectively decided to stop the work, according to the Desh Gujarat report. The decision, made during a crucial meeting at Zalod, came into effect today, as the community seeks to address grievances related to the project that remain unresolved.The key issue driving the protest is the construction's impact on the natural flow of rainwater. Villagers claim that the elevated expressway has obstructed water passage, causing waterlogging and crop damage. Despite multiple requests for compensation, both the construction company and the National Highway Authority have failed to respond, deepening the frustration of the affected community. In their efforts to resolve the situation, villagers approached the Prant Officer with a specific demand for compensation: two quintals each of wheat, maize, and rice for every family that has suffered crop losses. However, their appeals were met with silence, prompting the community to take more drastic action.After careful deliberation, the villagers decided to block the construction work on the expressway as a means to draw attention to their plight and pressure authorities to address their concerns. The blockade, set for Monday, December 16, will take place at Vasti Primary School, a symbolic site for the protest.As the day draws nearer, the villagers' resolve remains firm. Their actions highlight a larger struggle for justice and compensation in the face of development projects that negatively affect local communities. While the outcome is yet to be determined, it is clear that the villagers of Dahod district are committed to standing their ground until their demands are met.

# Gukesh Dommaraju Gets A Hero's Welcome in India After Historic Chess Victory



World Chess Champion Gukesh D returned to India on Monday, days after making history at the 2024 FIDE World Championship in Singapore. The 18-year-old became the youngest-ever World Chess Champion, surpassing Russia's Garry Kasparov's long-standing record, after defeating Chin a's Ding Liren in a nail-biting final. Gukesh received a hero's welcome at the airport, with officials from the Tamil Nadu government and the All India Chess Federat ion present to greet him. Spea king to ANI, he expressed his gratitude, saying, "Thank you for all the support. It means a lot to bring back the trophy. I hope we can have a great time celebrating together in the next few days."Amid cheers from fans and media, Gukesh said, "Your support gave me a lot of energy. It's an amazing feeling to win the world championship." He further added, "I could see the support and what it means to India. You guys are amazing ."Gukesh's triumph came after a thrilling match against Ding Liren, which was tied at 6.5-6.5 heading into the final game. Displaying remarkable composure, Gukesh secured a 7.5-6.5 victory to claim the title. The FIDE official X handle proudly announced, "Gukesh D is the YOUNGEST WORLD CHAMPION in history! "Reflecting on his defeat, Ding Liren acknowledged his opponent's brilliance, stating, "I was in shock when I realised I made a blunder. I played my best tournament of the year and have no regrets. It's a fair result."Gukesh is only the second Indian to win the world title after the legendary Viswanathan Anand, who has been instrumental in mentoring him through his academy. Anand's guidance played a significant role in shaping Gukesh's journey to the top.The dramatic finale of the championship concluded an intense series, with Game 13 ending in a draw before the decisive final round.








# దంచికొట్టిన మాజీ కేంద్రమంత్రి.. పాలిటిక్స్‌లోకి కాకుండా క్రికెట్‌లోకి వస్తే కథ వేరే ఉండు..



టీబీకి వ్యతిరేకంగా నిర్వహించిన క్రికెట్ మ్యాచ్లో మాజీ కేంద్రమంత్రి అనురాగ్ ఠాగుర్ సెంచరీ చేశారు. లోక్‌సభ స్పీకర్ %శ×%, రాజ్యసభ ఛైర్మన్ %శ×% జట్ల మధ్య స్నేహపూర్వక మ్యాచ్ జరిగింది. ఇందులో లోక్‌సభ స్పీకర్ %శ×% 73 పరుగుల తేడాతో రాజ్యసభ ఛైర్మన్ %శ×%ని ఓడించింది. ఈ స్నేహపూర్వక మ్యాచ్‌లో లోక్‌సభ స్పీకర్స్ ఎలెవన్ జట్టుకు అనురాగ్ ఠాకూర్ సారథ్యం వహించగా, రాజ్యసభ ఛైర్మన్ ఎలెవన్ జట్టుకు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టారు.అనురాగ్ ఠాకూర్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి 111 పరుగులు చేశాడు. దీంతో అతని జట్టు 73 పరుగుల తేడాతో విజయం సాధించింది. కెప్టెన్ అనురాగ్ ఠాకూర్ 59 బంతుల్లో సెంచరీ పూర్తి చేసి మొత్తం 65 బంతులు ఎదుర్కొని 111 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. దీంతో అనురాగ్ ఠాకూర్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.లోక్‌సభ స్పీకర్ ఎలెవన్ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 251 పరుగుల లక్ష్యాన్ని రాజ్యసభ ఛైర్మన్ ఎలెవన్ జట్టుకు ఇచ్చింది. ఛైర్మన్స్ %శ×% జట్టు 8 వికెట్లు కోల్పోయి 178 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇందులో మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్ 42 బంతుల్లో 74 పరుగులు చేశాడు.లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా త్రివర్ణ బెలూన్‌లను గాలిలోకి వదులుతూ మ్యాచ్‌ను ప్రారంభించగా, మ్యాచ్ ముగింపు కార్యక్రమంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ క్రీడాకారులకు అవార్డులు పంపిణీ చేసి ప్రోత్సహించారు. ఎంపీలంతా ప్రత్యేక రకమైన జెర్సీ ధరించి రంగంలోకి దిగారు. దానిపై టీబీ ఓడిపోతుంది.. భారత్ గెలుస్తుంది అని రాసి ఉంది. ఢిల్లీలోని మేజర్ ధ్యాన్ చంద్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరిగింది.బెస్ట్ బౌలర్ దీపేందర్ హుడా, బెస్ట్ ఫీల్డింగ్ నిషికాంత్ దూబే, బెస్ట్ బ్యాట్స్‌మెన్ మహ్మద్ అజారుద్దీన్, రామ్ మోహన్ నాయుడు, ఇమ్రాన్ ప్రతాప్‌గఢ్హి గోల్డెన్ డక్, కె. సుధాకర్ సూపర్ సిక్స్ కొట్టారు. మనోజ్ తివారీ సూపర్ క్యాచ్ పట్టాడు. అనురాగ్ ఠాకూర్ అత్యధిక బౌండరీలు కొట్టాడు. చంద్రశేఖర్ ఆజాద్‌కు ఫైటర్ ఆఫ్ ది మ్యాచ్ టైటిల్ లభించింది.

# 6,6,6,6,6,6,6.. వామ్మో.. ఇదేం బాదుడు భయ్యా..



4 ఓవర్లలో 57 పరుగులు.. ఈ యాభై ఏడు పరుగుల్లో కొట్టిన సిక్సర్ల సంఖ్య 7. ఇలా దక్షిణాఫ్రికా బ్యాటర్లు చీల్చి చెండాడిన బౌలర్ పేరు హారిస్ రౌఫ్. సెంచూరియన్‌లోని సూపర్‌స్పోర్ట్ పార్క్ మైదానంలో దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. కెప్టెన్ నిర్ణయాన్ని సమర్థిస్తూ సయీమ్ అయ్యూబ్ (98) అర్ధ సెంచరీతో రాణించగా, లోయర్ ఆర్డర్‌లో వచ్చిన ఇర్ఫాన్ ఖాన్ 30 పరుగులు చేశాడు. ఫలితంగా 20 ఓవర్లలో పాక్ స్కోరు 5 వికెట్ల నష్టానికి 206 పరుగులు చేసింది.బలమైన బౌలింగ్ లైనప్ ఉన్న పాకిస్థాన్ జట్టు ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తుందనే నమ్మకంతో ఉంది. అయితే, ఈ నమ్మకాన్ని సౌతాఫ్రికా ఓపెనర్ రీజా హెండ్రిక్స్ పవర్‌ప్లేలోనే వమ్ము చేశాడు. ఎందుకంటే దక్షిణాఫ్రికా జట్టు తొలి ఆరు ఓవర్లలో 52 పరుగులు చేసింది.ముఖ్యంగా హారిస్ రవూఫ్ వేసిన తొలి ఓవర్‌లోనే రీజా హెండ్రిక్స్ 2 భారీ సిక్సర్లతో 14 పరుగులు పిండుకున్నాడు. 11వ ఓవర్‌లో మరోసారి బౌలింగ్‌కు వచ్చిన రవూఫ్‌పై రాస్సీ వాన్ డెర్ డస్సెన్ మరో రెండు సిక్సర్లు బాదాడు. ఈ ఓవర్‌లోనూ 14 పరుగులు రాబట్టాడు.ఆ తర్వాత హారిస్ రవూఫ్ 16వ ఓవర్ బౌల్ చేశాడు. ఈసారి కూడా రీజా హెండ్రిక్స్ 2 భారీ సిక్సర్లతో మొత్తం 16 పరుగులు రాబట్టాడు. 19వ ఓవర్‌లో హారిస్ రవూఫ్ వేసిన ఓవర్‌లో రాస్సీ వాన్ డెర్ డస్సెన్ 1 సిక్స్ కొట్టి మొత్తం 13 పరుగులు సాధించాడు.

# డ్యాషింగ్ డైరెక్టర్ మళ్లీ -గోలీమార్ ని దించుతున్నాడా?




వరుస పరాజయాల్లో ఉన్న డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తదుపరి ఏ హీరోతో సినిమా చేస్తాడని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. స్టార్ హీరోలంతా పాన్ ఇండియా ప్రాజెక్ట్ ల తో బిజీగా ఉన్నారు. టైర్ -2 హీరోలు కూడా కొత్త దర్శకులతో ఇన్నోవేటివ్ సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అనుభవం లేకపోయినా అవకాశం ఇచ్చి ధైర్యంతో ముందుకెళ్తున్నారు. ఇలా హీరోలంతా బిజీగా ఉండటంతో హిట్ ఇచ్చిన డైరెక్టర్లే వెయిట్ చేయాల్సిన పరిస్థితి ఎదురైంది.ఇక ఫ్లాప్ లు ఇచ్చిన డైరెక్టర్ ఏ హీరో ఛాన్స్ ఇస్తాడు అనే డౌట్ రావడం సహజమే. అయితే పూరి గత ట్రాక్ తో ఏదో హీరో ఛాన్స్ ఇస్తాడనే కాన్ఫిడెన్స్ కొందరిలో ఉంది. ఈ నేపథ్యంలో పూరి కోసం మ్యాచో స్టార్ గోపీచంద్ రంగంలోకి దిగుతున్నట్లు సమాచారం. ఇటీవలే పూరి అతడికి స్టోరీ చెప్పి మెప్పించారట. వచ్చే ఏడాది ఈ సినిమా ప్రారంభమవుతుందని సమాచారం. ఈ చిత్రం ఇద్దరికీ సాలిడ్ కంబ్యాక్ అవుతుందని సన్నిహిత వర్గాల సమాచారం.గోపీచంద్ కి కూడా చాలా కాలంగా సరైన విజయాలు లేవు. ఇటీవలే శ్రీనువైట్లతో విశ్వం చేసాడు. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితాలు సాధించలేదు. దీంతో గోపీచంద్ మార్కెట్ పైనా కొంత ప్రభావం పడిందే ప్రచారం జరుగు తుంది. ఈ నేపథ్యంలో తదుపరి చిత్రం కోసం పూరి సీన్ లోకి రావడం ఆసక్తికరంగా మారింది. మరి ఈసారి పూరి ఎలాంటి కంటెంట్ తో ముందుకొస్తాడో చూడాలి. ఆయన మార్క్ యాక్షన్ చిత్రం చేస్తాడా? కొత్తగా ట్రై చేస్తాడా? అన్నది చూడాలి.ఒకప్పుడు పూరి ప్రాడక్ట్ అంటే మార్కెట్ లో ఓ బ్రాండ్ గా వెళ్లిపోయేది. డిస్ట్రిబ్యూటర్లు..బయ్యర్లు ఎగబడి కొనేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి లేదు. వరుస వైఫల్యాలు ఆయనపై నమ్మకాన్ని సన్నగిల్లేలా చేసాయి. గోపీ చంద్ రూపంలో మరో అవకాశం పూరి చేతుల్లో కనిపిస్తుంది. మరి ఈసారైనా సాలిడ్ హిట్ తో కంబ్యాక్ అవుతారేమో చూడాలి.

# పట్టు చీరలో సంయుక్త.. సో గోర్జియస్ గురూ!



మాలీవుడ్ బ్యూటీ సంయుక్త మీనన్ కు టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినా మంచి ఫేమ్ సంపాదించుకున్నారు. తనకంటూ ప్రత్యేక ఫ్యాన్ బేస్ ను సొంతం చేసుకున్నారు. వరుస హిట్స్ అందుకోవడం వల్ల గోల్డెన్ బ్యూటీ అనే ట్యాగ్ ను దక్కించుకున్నారు.మాలీవుడ్ మూవీ పాప్ కార్న్ తో సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన అమ్మడు.. ఆ తర్వాత వరుస చిత్రాల్లో నటించారు. తన యాక్టింగ్ తో అందరినీ మెప్పించారు. మూడేళ్ల క్రితం ఎరిడ చిత్రంతో కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత ఏడాది తెలుగు సినీ ప్రియులకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ భీమ్లా నాయక్ మూవీతో పలకరించారు సంయుక్త.అందులో టాలీవుడ్ హల్క్ రానా భార్యగా కనిపించి మెప్పించారు. తన అందం, అభినయంతో అలరించారు. ఆ తర్వాత నందమూరి కళ్యాణ్ బింబిసారలో హీరోయిన్ గా ఛాన్స్ కొట్టేశారు. ఆ సినిమాతో మంచి హిట్ ను తన ఖాతాలో వేసుకున్నారు. అదే ఏడాది గాలిపట -2 మూవీతో శాండల్ వుడ్ లోకి కూడా సంయుక్త ఎంట్రీ ఇచ్చారు.ఇక బింబిసార హిట్ తో తెలుగులో వరుస అవకాశాలు అందుకున్నారు. సార్ మూవీతో ఆమె కెరీర్ మలుపు తిరిగిందనే చెప్పాలి. అందులో తన నటనతో ఫిదా చేశారు. ఆ తర్వాత సాయి దుర్గ తేజ్ విరూపాక్షతో కెరీర్ లోనే ది బెస్ట్ హిట్ ను అందుకున్నారు. అనంతరం డెవిల్ లో నటించినా.. అనుకున్న స్థాయిలో హిట్ సాధించలేకపోయారు.ఇప్పుడు చేతి నిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. యంగ్ హీరో నిఖిల్ తో స్వయంభూ సినిమా చేస్తున్నారు. శర్వానంద్, బెల్లంకొండ శ్రీనివాస్ తో చెరో చిత్రంలో యాక్ట్ చేస్తున్నారు. వాటితో పాటు మరికొన్ని మూవీలను లైన్ లో పెట్టినట్లు తెలుస్తోంది. అయితే సినిమాలతో బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటారు.ఎప్పటికప్పుడు పర్సనల్ తోపాటు కెరీర్ విషయాలను షేర్ చేసుకుంటూ ఉంటారు. కొత్త కొత్త పిక్స్ ను పోస్ట్ చేస్తుంటారు. ఎక్కువగా చీరల్లో దిగిన ఫోటోస్ ను షేర్ చేస్తుంటారు. ట్రెడిషనల్ గా కనిపిస్తూనే మాయ చేస్తుంటారు. సింపుల్ అండ్ ప్లెయిన్ శారీస్ లో ఎక్కువగా ఫోటో షూట్ చేసి తన ఫ్యాన్స్ కు ట్రీట్స్ ఇస్తుంటారు అమ్మడు.తాజాగా కొత్త పిక్స్ ను షేర్ చేశారు. బనారస్ చీరలో అందాలు ఆరబోశారు. హెయిర్ లీవ్ చేసుకుని రకరకాల పోజులు ఇచ్చారు. సింపుల్ మేకప్ తో అందరినీ ఫ్లాట్ చేశారు. తన నవ్వు, చూపుతో మైండ్ బ్లాక్ చేశారు. సంయుక్త పిక్స్ నెట్టింట తెగ చక్కర్లు కొడుతుండగా.. ఫోటోలు చాలా బాగున్నాయని నెటిజన్లు చెబుతున్నారు. లైకులు కొడుతూ షేర్ చేస్తున్నారు. సో గోర్జియస్ సంయుక్త మేడం జీ అంటూ కామెంట్లు పెడుతున్నారు.

# భాగ్యశ్రీ.. సింపుల్‌గా సెగలు రేపుతోందిగా!



మరాఠీ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే.. మాస్ మహారాజా రవితేజ మూవీతో టాలీవుడ్ సినీ ఇండస్ట్రీకి పరిచయమైన విషయం తెలిసిందే. ఫ్రెండ్స్ ఎంకరేజ్మెంట్ తో మోడలింగ్ లో అడుగుపెట్టి కెరీర్ స్టార్ట్ చేసిన అమ్మడు.. ఆ తర్వాత అనేక బ్రాండ్స్ ను ప్రమోట్ చేశారు. పలు బిజినెస్ యాడ్స్ లో కనిపించి స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు.గత ఏడాది బాలీవుడ్ మూవీ యారియన్ -2తో సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమాలో తన అందం, అభినయంతో మెప్పించారు. చందూ ఛాంపియన్ అనే మరో హిందీ సినిమాలో నటించిన భాగ్యశ్రీ.. మిస్టర్ బచ్చన్ తో తెలుగులోకి వచ్చారు. ఆ సినిమాలో జిక్కీ రోల్ పోషించి తన యాక్టింగ్ తో మంచి ప్రశంసలు అందుకున్నారు.ఆమె హావభావాలతోపాటు డ్యాన్స్ కు టాలీవుడ్ మూవీ లవర్స్ ఫిదా అయ్యారు. మూవీ అనుకున్న స్థాయిలో ఆకట్టుకోకపోయినా.. భాగ్యశ్రీ మాత్రం స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచారు. మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. ఆ తర్వాత ఆమెకు ఆఫర్లు వచ్చినట్లు కనిపించకపోయినా.. రీసెంట్ గా రెండు క్రేజీ ఛాన్సులు అందుకున్నారు.ప్రస్తుతం మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ కాంత మూవీలో హీరోయిన్ గా యాక్ట్ చేస్తున్నారు. పీరియాడికల్ థ్రిల్లర్ జోనర్ లో రూపొందుతున్న ఆ సినిమాలో రానా విలన్ గా నటిస్తున్నారు. అదే సమయంలో యంగ్ హీరో రామ్ పోతినేని సినిమాలో హీరోయిన్ గా కనిపించనున్నారు. రీసెంట్ గా ఆ మూవీ షూటింగ్ స్టార్ట్ అయింది.అయితే సోషల్ మీడియాలో మిగతా హీరోయిన్లలాగా అంతలా యాక్టివ్ గా ఉండరు. అప్పుడప్పుడు మాత్రమే క్రేజీ పిక్స్ ను పోస్ట్ చేస్తుంటారు. కానీ ఓ రేంజ్ లో అలరిస్తుంటారు. తాజాగా కొత్త ఫొటోస్ ను షేర్ చేశారు. వైట్ టాప్, డెనిమ్ జీన్స్ లో దిగిన ట్రెండీ పిక్స్ ను పంచుకున్నారు. ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.భాగ్యశ్రీ పిక్స్ అదిరిపోయాయని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. సో గ్లామరస్ మేడమ్ అని చెబుతున్నారు. అట్రాక్ట్ అవుతున్నామని అంటున్నారు. లైకులు కొడుతూ షేర్ చేస్తున్నారు. సింపుల్ గా ఉండే సెగలు రేపుతున్నారని రచ్చ రచ్చ చేస్తున్నారు. నెక్ట్ మూవీస్ తో మంచి హిట్స్ కొట్టాలని ఆకాంక్షిస్తున్నట్లు చెబుతున్నారు. మరి అమ్మడు తన చేతిలో ఉన్న కొత్త చిత్రాలతో సినీ ప్రియులను ఎలా ఆకట్టుకుంటారో వేచి చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM